18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 16 జనవరి 2025 | పేజీలు 16

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రసిద్ధ దేవాలయం పెన్నహెూబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు వేకువ జామునే శ్రీ లక్ష్మీనరసింహస్వామి మూలవిరాట్ కు విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి, వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీనరసింహస్వామి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిపై కొలువు తీర్చారు.

మిగతా 2లో

# ఐనా.. మారలే..!!

- అధికారి, రైటర్లు ఒకటయ్యారు -కలిసికట్టుగా దోపిడీ పర్వం
- ధర్మవరం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అంతులేని అవినీతి
- సామాన్యులపై భారీగా అదనపు భారం -మామూళ్ల దందా తట్టుకోలేక....
- రిజిస్ట్రేషన్ కోసం ఇతర ప్రాంతాలకు వెళుతున్న కొనుగోలుదారులు




**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం రిజిస్ట్రేషన్ కార్యాలయం.... ఇక్కడ అవినీతికి అంతులేకుండా పోతోంది. అక్కడ అవినీతి దందాను అరికట్టాల్సిన అధికారి ఆ రైటర్లతోనే లోపాయకారి ఒప్పందం కుదుర్చుకోవడంతో అక్కడ అవినీతి మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతోంది. తాము ఉన్న గదులకు గుడ్ విల్ కట్టామన్న ఒకే ఒక్క సాకు చూపుతూ క్రయవిక్రయదారులపై పడి పీకుతుంటున్నారన్న అపవాదు సర్వత్ర వినిపిస్తోంది. ఉమ్మడి అనంత జిల్లాలో ఎక్కడ ఏ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో లేనంత అవినీతి ఇక్కడ కొనసాగిస్తున్నారన్న విమర్శలు పలువురు నుంచి వ్యక్తం అవుతున్నాయి. ఇక్కడ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్తే భూమి లేదా స్థల విలువకు కట్టే చలానా ఫీజు కంటే అధికంగా వసూలు చేసే పరిస్థితి కూడా లేకపోలేదు. అందుకు ప్రధాన కారణం కార్యాలయంలో ఆ అధికారి రైటర్లతో కుమ్మక్కు కావడమే. ఆ అధికారి అండదండలు పుష్కలంగా ఉండడంతో ఆ రైటర్లు దందాకు రైట్ రైట్




అంటున్నారు. రిజిస్ట్రేషన్ కోసం ఆ కార్యాలయానికి వెళ్లాలంటేనే వారు చెప్పే లో ఫీజు చెప్పగానే భయపడే పరిస్థితి ఇక్కడ నెలకొందంటే ఏ స్థాయిలో అక్రమార్జనకు పాల్పడుతున్నారు చెప్పకనే తెలుస్తోంది. సాయంత్రం కాగానే ఎవరెవరు ఎన్నెన్ని రిజిస్ట్రేషన్ చేశారో వాటిని లెక్క గట్టి ఎవరి వాటా ప్రకారం వారు ఏర్పాటు చేసుకొన్న మధ్య వర్తుల ద్వారా అంద చేసే మిగిలిన భారీ మొత్తం తో జేబులు నింపుకోగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మాత్రం జేబులు ఖాళీ అవుతున్నాయి. ఐతే ఆ అధికారి ఇచ్చే వాటా కంటే పదింతలు అధికంగా రైటర్లు దోపిడీ చేస్తూ ప్రజల జేబులు గుల్ల చేస్తున్నారన్న విమర్శలు ప్రజల నుంచి బాహాటంగా వినిపిస్తున్నాయి. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలు తట్టుకోలేక ఇతర ప్రాంతాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి క్రయవిక్రయదారులు ముగ్గు చూపడం ఇక్కడ అవినీతికి తార్కానంగా నిలుస్తోంది. ప్రతిరోజు 40 నుంచి 50 కి తక్కువ కాకుండా రిజిస్ట్రేషన్ జరుగు తుండగా వాటి రూ.8 నుంచి 10 లక్షల రూపాయల దాకా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారి నుంచి అప్పనంగా నొక్కేయడం సాయంత్రం కాగానే ఇద్దరు మధ్యవర్తుల ద్వారా ఎవరి వాటాలు వారికి చేరుతున్నాయి అన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి.

### కలసి కట్టుగా దోపిడీ.....

రిజిస్ట్రేషన్ కార్యాలయంలో కలసికట్టుగా అంతా ఏకమై ప్రజల నుంచి దోపిడీ పర్వానికి దిగుతున్నారన్న విమర్శలు క్రయవిక్రయదారుల నుంచి వ్యక్తమవుతున్నాయి. రిజిస్ట్రేషన్ కు నిబంధనలు సరిగా ఉంటే ఒక రకమైన లో ఫీజు ఉండగా అందుకు అందు విరుద్ధంగా ఉంటే రైటర్ అధికారి పంట పండినట్లే .

మిగతా 4లో

# సేవాఘడ్ పవిత్రమైన స్థలం : కలెక్టర్

- సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి... వారు చూపిన బాటలో నడవాలి



గుత్తి, మేజర్ న్యూస్ : సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ వెలసిన సేవాగడ్ పవిత్రమైన స్థలమని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం గుత్తి మండలం సేవాగడ్ లో శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన కలెక్టర్ యంపి కు బంజారాల నాయకులు స్వాగతం పలికారు. ఆనంతరం జగదాంబ మాత అలయం సెవాలాల్ అలయంలో అర్చకులు మారుతి ప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా.వినోద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలను స్థానిక పండుగగా ప్రకటించి అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు ఇచ్చారని అన్నారు. అందుకనుగుణంగా జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించామన్నారు. ప్రభుత్వం జయంతి ఉత్సవాల కోసం రూ.50లక్షల రూపాయలను మంజూరు చేసిందని, ఉత్సవాల నిర్వహణకు పెట్టిన ఖర్చు అంతా అందిస్తామన్నారు. దేశంలో బంజారాలు వివిధ ఉన్నత స్థానాల్లో ఉన్నారని, వారి స్వస్థలం గుత్తి మండలం సేవాగడ్ లో ఉండడం గర్వకారణంగా ఉందన్నారు. సేవాగడ్ దేశంలో ముఖ్యమైన, పవిత్రమైన స్థలమన్నారు. సేవాగడ్ లో భోజనశాల ఏర్పాటుకు ఎంపీ నిధుల నుంచి పదిలక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని, భోజనశాలను త్వరగా పూర్తి చేస్తామన్నారు. కర్ణాటక, ఇతర ప్రాంతాల్లో కూడా బంజారాలు ఉన్నారని, వారు అందరితో మంచి సంతృప్తికర సంబంధాలు కలిగి ఉంటారని, వారు కష్టపడి చదివి పరీక్షలు రాసి ఉద్యోగులు సంపాదిస్తారని, అయినా వారి మూల స్థలాన్ని మర్చిపోయేవారు కాదన్నారు. సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు అంబిక

మిగతా 2లో

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- జిల్లా ఎస్పీ వి.రత్న

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లాలో ప్రతి ఒక్కరూ తమ ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుకుంటారో కార్యాలయాలు కూడా అలాగే పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా ఎస్పీ వి.రత్న పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి.రత్న పోలీస్ అధికారులు, డిపిఓ సిబ్బంది మరియు ఏఆర్ పోలీసుల తో కలిసి ఎస్పీ చీపురు పట్టి కార్యాలయ ఆవరణాన్ని శుభ్రపరిచారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న ఏఆర్ పోలీసులు డిపిఓ కార్యాలయ సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమం చేపట్టారు. ఎస్పీ మాట్లాడుతూ మన చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే అందరూ ఆరోగ్యంగా ఉండడంతో పాటు ప్రశాంతమైన వాతావరణం నెలకుంటుందన్నారు. ప్రతి మూడో శనివారం అన్ని జిల్లాలో ఉన్న అన్ని సబ్ డివిజన్లోని పోలీస్ స్టేషన్లలో ఈ కార్యక్రమాలు చేపట్టాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డి.ఎస్.పి శ్రీనివాసులు, ఎస్బిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, ఏవో సుజాత, డిసిఆర్బి సిఐ శ్రీనివాసులు, ఆర్ఐ మహేష్, ఎస్బిఎస్ఐ ప్రదీప్ కుమార్, ఏఆర్ సిబ్బంది డిపిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## కక్కలపల్లి పంచాయితీలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండలం కక్కలపల్లి పంచాయితీలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని పంచాయితీ కార్యదర్శి యూ.హిదయతుల్లా ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయంలోనూ, పంచాయితీలోని వీధుల్లో పేరుకుపోయిన చెత్తను పారిశుధ్య కార్మికులు, సచివాలయ ఉద్యోగులు చీపుర్లు పట్టుకుని శ్రమదానం నిర్వహించారు. పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు, ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహిస్తూ వీధులను శుభ్రం చేస్తున్నట్లు తెలిపారు. పంచాయితీలో ఇంటింటికి వెళ్లి మహిళలకు తడిచెత్త, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్‌లో ప్రజలు భాగస్వామం కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కురుగుంట అంధుల అనాథ ఆశ్రమానికి నిత్యవసర సరుకులు అందచేత



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండలం కురుగుంట గ్రామం లోని అంధుల,ఆనాథ ఆశ్రమా నికి జిల్లా పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో రిటైర్డ్ లెక్చరర్ సుబ్బరాయుడు సహకారంతో రూ.4వేలు విలువైన నిత్యవసర సరుకులను శనివారం అందచేశారు. ఈ సందర్భంగా పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బి.పెద్దన్న గౌడ్, శీలా జయరామప్ప మాట్లాడుతూ సంఘం ఆధ్వర్యంలో నగరంలో ప్రతి నెల వృద్ధ, ఆనాథ ఆశ్రమాన్ని సందర్శించి తగిన సాయం అందించాలని నిర్ణయిచామని, అందులో భాగంగానే కురుగుంట గ్రామంలో లక్ష్మినారాయణ, రిటైర్డ్ టీచర్ (అంధులు) మదారమ్మ దాదాపు 40మంది అంధులు, అనాథ పిల్లలతో తమ స్వంత భవనంలో నిర్వహిస్తున్న ఆశ్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. వారి నిస్వార్థ సేవలను గుర్తించి ఆశ్రమానికి రు.4000 విలువ కల్గిన నిత్యావసర సరుకులు, కూరగాయలను రిటైర్డ్ లెక్చరర్ పి.సి.సుబ్బరాయుడు అందించారని కొనియాడారు. ఇలా వృద్ధు, ఆనాథ ఆశ్రమాలకు సాయం అందించాలనే రిటైర్డ్ ఉద్యోగులు పెన్షనర్స్ భవన్‌లో ప్రత్యేక కమిటిని ఏర్పాటు చేశామని, వారిని సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం కోశాధికారి రామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రభాకర్, సంయుక్త కార్యదర్శులు క్రిష్టప్ప, వరదరాజులు, సభ్యులు అనంతయ్య, రిటైర్డ్ చంద్రాయుడు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత - ఎంపీడీవో దివాకర్

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : పరిసరాల పరిశుభ్రత ప్రజలందరి బాధ్యత... అందరూ భాగస్వాములై స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివాస్‌లో అనంతపురము రూరల్ మండలాన్ని ముందంజలో నిలుపుదామని ఎంపిడివో దివాకర్ పేర్కొన్నారు. అనంతపురము రూరల్ పంచాయితీ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివస్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపీడీవో దివాకర్, సర్పంచ్ ఉదయ్ శంకర్, ఎంపీటీసీ లక్ష్మి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్యాలయ పరిసరాలను శుభ్రం చేశారు. పంచాయితీలో పలు చోట్ల పేరుకుపోయిన చెత్తను తొలగించారు. అనంతరం ప్రజలకు, పారిశుధ్య కార్మికులకు తడిచెత్త, పొడి చెత్త ఎలా వేర్వేరుగా వేరు చేసి అందించాలని అనే వాటిపై ఎంపీడీవో అవగాహన కల్పించారు. ప్రతి నెల మూడవ శనివారం తప్పనిసరిగా స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు రక్షణ కిట్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, పారిశుధ్య ఉద్యోగులు పాల్గొన్నారు.



# సేవాఘడ్ పవిత్రమైన స్థలం : కలెక్టర్

మొదటి పేజీ తరువాయి



లక్ష్మినారాయణ మాట్లాడుతూ పండుగ వాతావరణంలో సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారికంగా సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలను నిర్వహించాలని ప్రకటించారని, సేవాలాల్ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, వారు చూపిన బాటలో నడవాలని ఈ జయంతి ఉత్సవాలకి ఘనంగా ఏర్పాట్లు చేశారన్నారు. ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. భారతదేశాన్ని సనాతన ధర్మానికి పుణ్యభూమి, కర్మభూమిగా కొలుస్తున్నామని, వందల ఏళ్ల కిందటే సంప్రదాయాన్ని గౌరవించడం కోసం గురజాడ అప్పారావు, రాజా రామ్మోహన్రావు, జ్యోతిబాపూలే, పుట్టపర్తి సత్యసాయి బాబా, తదితరుల చరిత్రను తెలుసుకున్నామని, వారి కోవలోనే సంత్ సేవాలాల్ మహరాజ్ ఆనాడే జంతుబలులు ఇవ్వకూడదని, దురాచారాలు మానుకోవాలని పిలుపునిచ్చారని, అలాంటి మహనీయుని ఆలోచనలను మనం కొలుచుకోవాలన్నారు. సేవాగడ్ మంచి పుణ్యస్థలం అని, ఇక్కడ భోజనశాల కోసం 10 లక్షల రూపాయలు కేటాయిస్తున్నామన్నారు. ప్రభుత్వం గిరిజన జాతి అభివృద్ధికి అనేక రకాల సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. గిరిజనుల పిల్లలందరినీ తల్లిదండ్రులు బాగా చదివించుకోవాలన్నారు. అంతేకాకుండా ఉత్సవాల ఏర్పాట్లను బాగా చేసిన ఆర్డీఓ, డిఎస్పీ, డిఎల్డివో, డిటిడబ్ల్యుఓ, ఎంపిడిఓ, తహసీల్దార్ లు, ఆర్డబ్ల్యుఎస్, ట్రాన్స్కో డిఈలను, సిడిపిఓ, సిఐ, మున్సిపల్ కమిషనర్ లను జిల్లా కలెక్టర్, ఎంపీలు శాలువా కప్పి సన్మానించారు. తదనంతరం జిల్లా కలెక్టర్, ఎంపిలను సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్టు అద్యక్షుడు జగన్నాథ్ రావు, రవీంద్ర నాయక్, కేశవనాయక్, సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులు, డిఎస్పీ శ్రీనివాస్, డిఎల్డివో విజయలక్ష్మి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ జగన్నాథరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీంద్ర నాయక్, వైస్ ప్రెసిడెంట్ కేశవ నాయక్, జనరల్ సెక్రెటరీ అస్వర్త నాయక్, ట్రెజరర్ముని నాయక్, ఎంపిడిఓ ప్రభాకర్, తహసీల్దార్ ఓబులేసు, ఆర్డబ్ల్యుఎస్, ట్రాన్స్కో డిఈలను, సిడిపిఓ, సిఐ, మున్సిపల్ కమిషనర్లు, ఆయా శాఖల అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ

మొదటి పేజీ తరువాయి

సతీ సమేత శ్రీవారి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు జరిపి స్వామివారిని ఆలయము చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. శ్రీ లక్ష్మినరసింహస్వామి వారికి ప్రాకారోత్సవం నిర్వహించి, ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖ మంటపములో కొలువు దీ ర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్తజనానికి అన్నదాన సంతర్పణ కొనసాగించారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది దీపక్, మారుతి ప్రసాద్, లీలావతి, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర, సమస్త భక్తులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాకు విశేష స్పందన..






### - వివిధ కంపెనీలకు 400 అభ్యర్థుల ఎంపిక

మడకశిర, మేజర్ న్యూస్ :స్థానిక పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద శనివారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన మేఘ జాబ్ మేళాకు నియోజకవర్గ నిరుద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ మేఘ జాబ్ మేళాకు దాదాపు 50 కంపెనీలకు చెందిన ప్రతినిధులు నిర్వహించిన ఇంటర్వ్యూ లలో దాదాపు 400లకు అభ్యర్థులు వివిధ కంపెనీ లకు అర్హత సాదించి ఉద్యోగాలు పొందారు. మెగా జాబ్ మేళాకు నిరుద్యోగుల పట్ల విశేష స్పందన రావడంతో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు , మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి సంతోషం వ్యక్తం చేస్తూ,ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మీడియా తో మాట్లాడుతూ..,..గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్ర యువత ఉద్యోగావకాశాలు లేక పక్క రాష్ట్రాలకు వలసలు వెళ్లారని,. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి యువతకు ఉద్యోగావకాశాలు పెరుగుతున్నాయ న్నారు.. కూటమి ప్రభుత్వం వలసలు నివారణ లో భాగంగా రాష్ట్ర యువతకు వర్క్ ఫ్రం హెూమ్ ధ్వారా కుటుంబానికి దగ్గరగా ఉండే అవకాశాలు కల్పిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అందించే నైపుణ్యాలను యువత సధ్వినియోగం చేసుకుని మరిన్ని ఉద్యోగాలు సాధించాలన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాల విషయంలో సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు, అనంతరం . మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ..,.మెగా జాబ్ మేళాకు పెద్ద ఎత్తున నిరుద్యోగులు తరలి వచ్చి ఉద్యోగాలు సాధించడం ఆనందంగా ఉందన్నారు. గత వైసీపీ పాలనలో జగన్ మోహన్ రెడ్డి దుర్మార్గపు పాలనలో రాష్ట్ర యువతకు ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి యువత భవిష్యత్తుకు బంగారుబాటలు వేయడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు .అనంతరం . మెగా జాబ్ మేళా లో అర్హత సాధించిన అభ్యర్థులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, వివిధ కంపెనీ ప్రతినిధులు, ఐదు మండలాల కన్వీనర్లు,జడ్పీటీసీ లు నాయకులు, అభ్యర్థులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

అగళి మేజర్ న్యూస్: స్థానిక బీసీ బాలుర హాస్టల్లో ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ శివానంద శనివారం హాస్టల్లోని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా హాస్టల్లో చదువుతున్న సుమారు 70 మంది విద్యార్థులను పరీక్షించి చర్మవ్యాధులు,దగ్గు,పడిశము, జ్వరము తదితర వ్యాధులు ఉన్నవారికి మందులను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోజు స్నానం చేయాలని, దుస్తులను శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత ఆరోగ్యం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వార్డెన్ సికిందర్ భాష, డాక్టర్ శివానంద, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ గీత, యోగేశ్వరి, రక్షిత,స్రవంతి విద్యార్థులు పాల్గొన్నారు.

## కూడేరులో "స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్"



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు ప్రతినెల మూడో శనివారము స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమమును కూడేరు ఎంపీడీవో కుల్లాయి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా మొదటగా కుల్లాయి స్వామి ఇబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేయడం జరిగినది. అనంతరం మండల అభివృద్ధి కార్యాలయంలో సిబ్బందితో కలిసి చీపురుతో పరిశుభ్రం చేశారు. అనంతరము హై స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి చెత్తను సేకరించి తడి చెత్తకు ఆకుపచ్చ డబ్బా పొడి చెత్తకు బ్లూ కలర్ డబ్బా మరియు హానికర పదార్థాలు వేయుటకు ఎర్ర కలర్ డబ్బా ఉపయోగించవలెనని విద్యార్థులకు గ్రామ ప్రజలకు మరియు క్లాప్ మిత్ర షెడ్ మిత్ర వారికి అవగాహన కల్పించారు. కార్యాలయము లోపల గదులలో తదుపరి కార్యాలయ ఆవరణలో శుభ్రం చేశారు, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల్లో కార్యాలయ పరిసరాల్లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి కుల్లాయి స్వామి, ఈ ఓ ఆర్ డి రాధాకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, సచివాలయ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తొండపాడులో రాతి దూలం లాగుడు పోటీలు ప్రారంభం



**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని తొండపాడు గ్రామంలో శనివారం రాష్ట్ర స్థాయి ఎద్దుల పోటీలను నిర్వహించారు. గ్రామంలో రంగనాధ స్వామి బ్రహ్మోత్సవాల్లో బాగంగా అలయ చైర్మన్ రంగస్వామి రెడ్డి యాధవ్, చిన్న రెడ్డి యాధవ్ అద్వర్యంలో నిర్వహించిన ఎద్దుల పోటీలకు గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అదేశాల మేరకు అయన తమ్ముడు టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విచ్చేసిన గుమ్మనూరు నారాయణ కు గ్రామ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎద్దుల పోటిలకు టెంకాయిలు కొట్టి ప్రారంబించారు. మొత్తం మూడు క్యాటగిరి ఎద్దుల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. మొదటి రోజున 32 జతలు పోటీలో ఉన్నట్లు రంగస్వామి రెడ్డి యాధవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యంపిటిసి జింకల నారాయణ స్వామి, టిడిపి నాయకులు రామాంజితో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుదిగుమ్మలో శ్రీ హనుమంతరాయ స్వామి రథోత్సవం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బూదిగుమ్మలో శ్రీ ఆంజనేయస్వామి తిరునాళ్లలో భాగంగా క్రోధి నామ సంవత్సరం మాఘ శుద్ధతదియ శనివారం శ్రీ హనుమంతరాయ స్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా శనివారం వేకువ జామున గంగపూజ గోపూజ శ్రీవారికి శుద్ధోదక పంచామృత అభిషేకాలు, అలంకరణ, కుంకుమార్చన పుష్పా రచన శ్రీవారి దర్శనం నివేదన తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించడం జరిగింది. సాయంత్రం ప్రదోషకాల పూజ శ్రీవారి పల్లికి సేవ గరుడస్తంభ దీపారాధన నిర్వహించి అనంతరం సాయంత్రం నాలుగు గంటలకు స్వామి వారి విగ్రహ మూర్తులను ఊరేగింపుగా తీసుకువచ్చి అలంకరించిన రథోత్సవం లో ఉంచి రథోత్సవముల లాగడం జరిగింది. ఈ తిరుణాలలో చుట్టుపక్క గ్రామాల నుంచికాక కర్ణాటక రాష్ట్రం నుంచి అనేక భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుని రథం లాగుటలో పోటీపడి రథం లాగడం జరిగింది. ఈ పూజా కార్యక్రమాలను పూజారి జ్ఞానేశ్వర్ స్వామి, కార్యనిర్వాహణాధికారి అక్కిరెడ్డి దేవస్థానం ధర్మకర్తలు ఎర్రి స్వామి శివశంకరయ్య, సలహాదారుడు మురళీకృష్ణ పూజారి వాసుదేవరావు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు భక్తులు పాల్గొని కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.

## ముగిసిన సేవాలాల్ జయంత్సోవాలు





**గుత్తి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సేవాఘడ్ లో సెవాలాల్ జయంత్సోవాలు శనివారం ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా ట్రస్టు అద్యక్షుడు జగన్నాథ్ రావు, కోశాధికారి రవీంద్ర నాయక్, ఉపాద్యాక్షులు కేశవనాయక్. జనరల్ సెక్రటరీ అశ్వర్థ నాయక్ అద్వర్యంలో ప్రధాన అర్చకులు మారుతి ప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 101 మంది యువతులు బోనాలతో వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అయా ప్రాంతాల నుండి సెవాలాల్ మాలధారణ భక్తులు స్వామి కి ఇరుముడులు సమర్పించి మెక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా సెవాలాల్ స్వామి అలయం ఎదుట ట్రస్టు సభ్యులు. బంజారాల నాయకులు మహాభోగ్ కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ ఉత్సవాలలో బంజారాల భక్తులు అయా శాఖ ఆధికారులు పాల్గొన్నారు.

## గవి మఠం సంస్థానంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠం సంస్థానం తో పాటు దేవదాయ శాఖ గవి మఠం సహాయ కమిషనర్, మేనేజరు కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని సిబ్బంది గోపాలకృష్ణ, నారాయణస్వామి తెలిపారు. రాష్ట్ర దేవదాయ శాఖ ఆదేశాల మేరకు, గవి మఠం సహాయ కమిషనర్, మేనేజర్ రాణి పర్యవేక్షణలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కార్యాలయ సిబ్బంది శనివారం గవి మఠం కార్యాలయంలో పరిశుభ్రత చర్యలు నిర్వహించారు. తొలుత సహాయ కమిషనర్ కార్యాలయం నందు స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పరిసర ప్రాంతాల పరిశుభ్రతకు కట్టుబడి ఉంటామని సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కార్యాలయం ఆవరణంలో చీపురు పట్టి చెత్తాచెదారాన్ని ఉడ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా కార్యాలయం, పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గవి మఠం ప్రాంగణంలో ఎక్కడ చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా శైవ క్షేత్రాన్ని ఆహ్వాదకరమైన వాతావరణంలో ఉంచుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గవి మఠం సిబ్బంది రఘు, వెంకటేశు లు, కరి బసి, గణేష్, మల్లప్ప, అర్చకులు విరుపాక్షి పాల్గొన్నారు.

## చెత్తాచెదారం లేని గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతాం

**ఉరవకొండ మేజర్ పంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్**





**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక మేజర్ గ్రామపంచాయతీ తోపాటు మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలను చెత్త కుప్పలు లేని పంచాయతీలుగా తీర్చి దిద్దుతామని మండల విస్తరణ అధికారి సతీష్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి హెచ్. ఈశ్వరప్ప తెలిపారు. శనివారం మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా మండల విస్తరణ అధికారి సతీష్ కుమార్, ఎంఈఓ హెచ్. ఈశ్వరప్ప గ్రామపంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులతో కలిసి పంచాయతీ కార్యాలయం నుంచి గడియార స్తంభం మీదుగా కవిత హెూటల్ కూడలి వరకు స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయ ప్రాంతాన్ని, పరిసర ప్రాంతాల్లో ఎక్కడ అపరిశుభ్రత లేకుండా పరిశుభ్రత కు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ప్రతి నెల మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే దిశగా చర్యలు చేపడతామన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన పెంచుకోవాలని గుర్తు చేశారు. పరిసర ప్రాంతాలను ఎలాంటి చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా శుభ్రంగా ఉంచుకుంటే దోమల వ్యాప్తి తగ్గి, ఎలాంటి రోగాలు దరి చేరవని మండల విస్తరణ అధికారి సతీష్ కుమార్, ఎంఈఓ హెచ్. ఈశ్వరప్ప అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది అబ్దుల్ రెహమాన్, నరసింహులు, పారిశుద్ధ మేస్త్రీలు జైనుసాబ్, నాగరాజు, లేపాక్షి, మహేష్, పెద్ద రామాంజనేయులు, చిన్న రామాంజనేయులు, సచివాల సిబ్బంది పరమేష్ నాయక్, వి ఎస్ ఏ లక్ష్మీదేవి, ప్రకాష్ గౌడ్, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

### జిల్లా స్థాయి పోటీలలో బహుమతి

## పొందిన మోకా ఆఫ్రిన్



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల నందు చదువుతున్న విద్యార్థిని మోకా ఆఫ్రిన్ అనే విద్యార్థిని అనంతపురం జిల్లాలో శనివారం రోజు జరిగిన అనంతపురం జిల్లా స్థాయిలో నిర్వహించిన రోడ్డు భద్రత అనే అంశం కాంపిటీషన్లోన వ్రైటింగ్ ప్రోగ్రామ్ పోటీలో పాల్గొన్న కనేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మొదటి సంవత్సరం ఎంపీసీ కి చెందిన మోకా ఆఫ్రిన్ నీ విద్యార్థికి తృతీయ బహుమతిని కలెక్టర్ మరియా జిల్లా అధికారుల చేత అవార్డు మరియు సర్టిఫికెట్ను అందుకోవడం జరిగినది. ఈ అవార్డు అందుకున్న సందర్భంలో కనేకల్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు ఈ అవార్డు ను అందుకున్న సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు. ఈ గౌరవం మన కనేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందినదని తెలిపారు. మోక ఆఫ్రిన్ ను విద్యార్థినిని కళాశాల అధ్యాపకు బృందం వారు మరియు తోటి విద్యార్థులు అందరు కలిసి అభినందించారు.

## నేటి నుండి మంజునాథ స్వామి ధ్వజస్తంభ ప్రతిష్ట

**-మలయాళ పండితులు బ్రహ్మశ్రీ శ్రీరంగం సరున్మోహన్ తంత్రి చేతులమీదుగా ప్రతిష్ట కార్యక్రమాలు**





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక శ్రీ మంజునాథ స్వామి దేవస్థానం ముందర ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమం ఆదివారం సోమవారం నిర్వహించబడినని గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు భక్తులు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమాలన్నీ కేరళ పండితులు బ్రహ్మశ్రీ శ్రీరంగం సరున్మోహన్ తంత్రి వారి అమృత హస్తాలతో ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించబడును. కార్యక్రమ వివరాలు శ్రీ మంజునాథ స్వామి దేవాలయం నిర్మాణం జరిగి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శ్రీ మంజునాథ స్వామి వారి నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట ఆదివారం సోమవారం రెండు రోజులు వైభవో పేతముగా జరుగును. పూజా కార్యక్రమాలు 16వ తేదీ ఆదివారం ఉదయం ఏడు గంటలకు అష్ట ద్రవ్య మహాగణపతి హెూమం, వాస్తు పూజ క్షేత్ర శుద్ధి, ద్వజ శుద్ధి, వాస్తు హెూమం నిర్వహించబడును సాయంత్రం 5:30 నిమిషాలకు కలశపూజ, విశేష దీపారాధన భగవతి సేవా జరుపబడును. 17వ తేదీ సోమవారం ఉదయం ఏడు గంటల 6 : 30 నిమిషాలకు మహాగణపతి హెూమం మృత్యుంజయ హెూమము మహాసుదర్శన హెూమము 9:30 కు నవగ్రహ ప్రతిష్ట 11:15 నిమిషాలకు ధ్వజస్తంభ ప్రతిష్ట, పూర్ణాహుతి మంగళహారతి వైభవంగా నిర్వహించబడును 12:30 నిమిషాలకు శ్రీ మంజునాథ స్వామి వారి అభిషేకము బ్రహ్మ కలశాభిషేకం మహా మంగళహారతి నిర్వహించబడును మధ్యాహ్నం ఒక గంటకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును. సూచన అష్ట ద్రవ్య మహాగణపతి హెూమం, మహాగణపతి హెూమం, మృత్యుంజయ హెూమం, మహా సుదర్శన హెూమం, యందు పాల్గొన్న దంపతుల వారి పేర్లను ముందుగా నమోదు చేసుకొని రసీదు పొందవలెను. అన్న వితరణ సేవ కార్యక్రమం నిర్వహించేవారు రిటైర్డ్ ఉపాధ్యాయులు కే. అనంతమ్మ కీర్తిశేషులు పి. రామి రెడ్డి కుమారుడు పి. సోమశేఖర్, పైకార్యక్రమాలకు బెలుగుప్ప మండల ప్రజలందరూ ఆహ్వానితులు అన్నారు.





## పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత : కలెక్టర్

పామిడి, మేజర్ న్యూస్ పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని వంకరాజుకాలువ గ్రామంలో శని వారం స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్లో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాలు చేప ట్టారు. ముందుగా వంకరాజుకాలువ గ్రామ శివారు ప్రాంతంలో ఉన్న చెత్త నుంచి సంపద కేంద్రంను ఆయన పరిశీలించారు. చెత్త సేకరణ, వానపాముల పెంపకంపై అడిగి తెలుసుకున్నారు. గ్రామాన్ని పరిశుభ్ర పరుస్తూనే పంచాయతీకి ఆదాయాన్ని కల్పించేలా ఎన్నో సదుపాయాలున్నాయన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవా ల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మొక్కను నాటి నీరు పోశారు. అనంతరం గ్రామ సచివాలయం నుంచి పలు నినాదాలు చేస్తూ అధికారులు, గ్రామస్తులు గ్రామ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన సభలో పరిశుభ్రతపై మహిళలకు అవగాహన కల్పించారు. తడిచెత్త, పొడిచెత్త ఏయే డబ్బాల్లో వేయాలని అడిగారు. కరెక్టుగా సమాధానం చెప్పిన మహిళలకు చెరలను అందజేస్తామన్నారు. కరెక్ట సమాధానం చెప్పిన మహిళలకు చీరలు అం దజేయాలని అధికారులకు సూచించారు. గ్రామాన్ని శు భ్రపరుస్తున్న పారిశుధ్య కార్మికులను సత్కరించారు. గ్రామం పరిశుభ్రతపై సంతృప్తిని వ్యక్తంచేశారు. స్వచ్ఛ దివాస్పై కలెక్టర్ స్వయంగా ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గుం తకల్లు ఆర్డీఓ శ్రీనివాస్, డ్వామా పీడీ సలీమ్ బాష, జడ్పీ సీఈఓ రామచంద్రారెడ్డి, డీపీఓ నాగరాజునాయుడు, డీఎల్డీఓ విజయలక్ష్మి, ఎంపీడీఓ తేజోత్స్న, తహసీల్దార్ శ్రీధరమూర్తి, ఉషారాణి, సర్పంచు లక్ష్మీదేవి, ఎంపీటీసీ సభ్యురాలు సువర్ణ, డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మీనారాయణరెడ్డి, ఈఓఆర్డి కృష్ణకుమార్, వెలుగు ఏపీఎం నల్లప్ప, ఏపీఓ మల్లీశ్వరి, పంచాయతీ కార్యదర్శి శివమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్ర బుక్కపట్నం లక్ష్యంగా స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం



బుక్కపట్నం మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే ఈ కార్యక్రమాన్ని బుక్కపట్నం మండలం పరిధిలోని 11 పంచాయతీల్లో తడి చెత్త పొడి చెత్త ప్రమాదకరమైన అంశాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఎంపీడీవో ఈఓఆర్డి ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు అందులో భాగంగా శ్రీ సత్యసాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఘనంగా కార్యక్రమాన్ని జరుపుకు న్నారు. పంచాయతీ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుల బాలికల పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుక్కపట్నం అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు

## చింతచెట్ల ఫలసాయం కోసం వేలంపాట

లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి మండల పరిధిలోని పులమతి పంచాయతీ పరిధిలో ఉన్న చింత చెట్ల ఫల సాయం వేలం వేయిస్తున్నట్టు గ్రామ సర్పంచ్ అశ్వత్ నారాయణ తెలి పారు. సోమవారం ఉదయం 10 గంటలకు పులమతి పంచాయతీ కార్యాలయం ఆవరణలో వేలం పాట నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వేలంపాటలో అందరూ పాల్గొనాల్సిందిగా ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## పురంలో స్వచ్ఛ - ఆంధ్ర... స్వచ్ఛ - దివస్ కార్యక్రమం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్ర మం క్రింద హిందూపురం పురపాల క సంఘం పరిధిలో ఉన్న 3, 4, 5, 6, 7 , 29వ వార్డు ల నందు ప్రతి మూడవ శనివారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో మున్సిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి మూడవ శనివారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ఏర్పాటు చేసి ఇంటి ఇంటికి వెళ్లి చెత్తను తీసుకొనుటకు ప్రతి వార్డులలో 12 బిన్ లు మరియు రెండు పుష్ కార్ట్ లను ఏర్పాటు చేశామన్నారు. చెత్తను చెత్త బండ్లకు ఇచ్చి హిందూపురం ని స్వచ్ఛ హిందూపురంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మంజుల, ఇర్షాద్ అహమ్మద్, ఆయూబ్, రోషన్ ఆలి, ఏ ఏ ఓ శోభన్ రెడ్డి, డిఈఈ మోహన్, ఏఈ జనార్ధన్, జిల్లా అధ్యక్షులు అంజినప్ప, మాజీ వైస్ చైర్మన్ జె పి కే రాము, సచివాలయం సిబ్బంది మరియు టీడీపీ నాయకులు అమరనాథ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పెదపల్లి ఉన్నత పాఠశాలను మోడల్ హైపాఠశాలగా తీర్చిదిద్దుదాం..

### - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** పుట్టపర్తి మండల పరిధిలోని పెదబల్లి ఉన్నత పాఠశాలను మోడల్ ఉన్నత పాఠశాలగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ శని వారం ఉదయం కలెక్టర్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. పాఠశాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మీ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. పాఠశాలలోని న్యూట్రిన్ గార్డెన్, వంటగది, స్టోర్ రూమ్, ప్రహరీ గోడతో పాటు తరగ తులను పరిశీలించారు. విద్యార్థులకు సురక్ష మైన తాగునీరు అందజేయాలని ప్రధానోపా ధ్యాయుడిని ఆదేశించారు. న్యూట్రిన్ గార్డెన్ పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థి దశ నుంచే మొక్కల పెంపకం ఆవశ్యకత ను తెలుసుకునేలా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. పాఠశాల ఆవరణలో కలెక్టర్ మొక్కలు నాటి నీరు పోశారు. సర్వ శిక్ష అభియాన్ ద్వారా పాఠశాలకు నీటి కొళాయిలు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలని డిఇఓ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ స్వచ్ఛ్ ఆంధ్ర లక్ష్యాల సాధనలో ప్రజలంతా భాగస్వా మ్యులు కావాలని, పర్యావరణాన్ని కాపాడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. పర్యావరణ రక్షణ వంటి అంశాలలో పాఠశాల విద్యార్థి నుంచి నాయకులు వరకు బాధ్యత తీసుకోవాలని, స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా దీర్ఘకాలంగా పేరుకుపోయిన చెత్తను, డంపింగ్ యార్డులను పూర్తిగా తొలగించే చర్యలు చేపట్టాలన్నారు. చెత్త కాగితాలు, వ్యర్థ పదార్థాలు, ప్లాస్టిక్ కాగితలను సంపూర్తిగా తొలగించాలన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి సందర్శించాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారి క్షేత్రస్థాయిలో తిరిగి ప్రజల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో కిష్టప్ప, మండల ప్రత్యేక అధికారి జేడి శు భదాస్, ప్రధానోపాధ్యాయులు రామమణి ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూఏ ఆచార్యులు డాక్టర్ కళ్యాణి, డాక్టర్ ఓం ప్రకాష్‌కు అవార్డులు..



అనంతపురం మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం అధ్యాపకులు మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ కే. కళ్యాణి రాధ, డాక్టర్ బి. ఓం ప్రకాష్ (అసిస్టెంట్ ప్రొఫిసర్) ( నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ) రూర్ కెలా లో రెండవ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఇన్నోవాషన్స్ ఇన్ తెరమో ఫ్లూయిడ్ ఇంజనీరింగ్ అండ్ సైన్సస్ లో ఈనెల 7వ తేదీ నుంచి తొమ్మిదవ తేదీ వరకు జరిగిన సదస్సు లో ఒక టెక్నికల్ పేపర్ మీద (ప్రెసెంటేషన్స్ ) ప్రదర్శనలు చేసినందుకు గాను మెకానికల్ విధాగం అధ్యాపకులు డాక్టర్ కే. కళ్యాణి రాధ, డాక్టర్ బి. ఓం ప్రకాష్ (అసిస్టెంట్ ప్రొఫిసర్) ఇద్దరికి సర్టిఫికెట్ అఫ్ బెస్ట్ టెక్నికల్ పేపర్ ( ఎ సోలార్ పవర్డ్ రాకర్ Bogle మైన్ డిటేషన్ వెహికల్ డిజైనడ్ అండ్ గ్రాంటెడ్ ఫర్ మిలిటరీ యూస్) అవార్డుకు సెలెక్టు అయినారు. ఈ సందర్భంగా ( నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ) రూర్ కెలా వారు ఈ అధ్యాపకులకు అవార్డు, సర్టిఫికెట్ తో పాటు మేమెంటో ను ఇచ్చి సత్కరించడం జరిగినది. ఈ అవార్డులు వచ్చినందుకు గాను కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి వారిని అబినందిస్తూ ఇలాంటివి ఇంకా మంచి మంచి ప్రచురణలు చేసి మన కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకరావాలని కోరారు.

## జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో స్వచ్ఛ్ ఆంధ్ర- స్వచ్ఛ్ దివస్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “స్వచ్ఛ్ ఆంధ్ర- స్వచ్ఛ్ దివస్” కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు ఈరోజు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నిర్వహించారు. ఏ.ఆర్ డీఎస్పీ నీలకంతేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏ.ఆర్ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని పరిసరాలను పరిశుభ్రం చేశారు. పారలు, గుణపం చేతపట్టి పిచ్చి మొక్కలను తొలగించారు. చిన్న చిన్న గుంతలు పూడ్చారు. అనంతరం ...ఆంధ్రప్రదేశ్ ను పరిశుభ్రపరచడంలో సహాయ పడుతుందని నమ్ముతూ నేటి నుండి నాతోటి వారికి స్వచ్ఛతపై అవగాహన కల్పించడానికి ప్రయత్నం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## ఐనా.. మారలే..!!

మొదటి పేజీ తరువాయి

అప్పుడే రంగంలోకి దిగిన రైటర్ కార్యాలయం లోపలికి వెళ్ళడం అక్కడ ఆ అధికారి తో గుస గుస లాడడం బయటకు రావడం చక చక జరిగి పోతాయి. మీ రిజిస్ట్రేషన్ చేసుకోవడం కష్టతరంగా ఉంది అధికారి ఎంత చెప్పినా ఒప్పుకోలేదు.. మరోసారి సాయంత్రం కలిసి మాట్లాడి ఒప్పించేలా చూస్తా... ఒప్పుకుంటే మాత్రం ఫలానా మొత్తం ఇవ్వాల్సి ఉంటుంది మాకు కాదు అది లో ఫీజు అందులో మాకు ఒక్క రూపాయి కూడా వద్దు అంటూ చిలక పలుకులు పలుకుతుంటారు. ఎక్కడ రిజిస్ట్రేషన్ ఆగిపోతుందో ఎవరైనా భయంతో అడిగినంత ఇద్దాం మొదట ఒప్పించి రిజిస్ట్రేషన్ జరిగేలా చూడండి అంటూ ప్రాధేయపడడం జరుగుతుంది. ప్రజల నిస్సహాయతను ఆసరాగా చేసుకున్న రైటర్లు తమ అవినీతికి తెరలేపుతుంటారు.

### రిజిస్ట్రేషన్ కోసం ఇతర ప్రాంతాల వైపు.....

ఇక్కడ విచ్చల విడిగా అవినీతి అక్రమాలు చోటు చేసుకుంటుం డడం తో వారు అడిగినంత ఇచ్చుకోలేక ధర్మవరం రిజిస్ట్రేషన్ కార్యాలయా నికా.. వద్దురా... బాబోయ్... అంటూ ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఇక్కడ నెలకొంది. రిజిస్ట్రేషన్ అంటే మొదట అవినీతి గుర్తుకొచ్చేది ధర్మవరం. సాక్షాత్తు రాష్ట్ర మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మవరంలో ఇలాంటి అవినీతి లో చోటు చేసు కుంటుండడం పలువురిని ఆశ్చర్యా నికి గురిచేస్తుంది. కూటమిలోని ఏ పార్టీ కూడా పోకపోవడంతో రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఆడింది ఆట పాడింది పాటగా మారుతోంది. కార్యాలయంలో సిండికేట్ గా మారి ఎవరికి దొరికింది వారు దోచుకుంటుండడంతో ప్రశ్నించలేని పరిస్థితి కూడా ఇక్కడ నెలకొంది. సామాన్యులు ఎవరైనా ప్రశ్నిస్తే వారి పనులకు ఇబ్బందులు కనిపిస్తూ వారిని టార్చర్ చేస్తుంటారని విమర్శలు కూడా లేకపోలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని ఇక్కడ జరుగుతున్న అవినీతి అక్రమాలు అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## శివరాత్రి బ్రహ్మోత్సవాలకు విరాళం



లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ దుర్గా పాపన్నసేశ్వర వీరభద్ర స్వామి శివరాత్రి బ్రహ్మోత్సవాలు భాగంగా వీరభద్ర స్వామి అన్న ప్రసాద్ సేవా ట్రస్ట్ వారు బ్రహ్మోత్సవాల నిర్వహణకు గాను లక్ష రూపాయల చెక్కును అందజేశారు. నిధులతో శివరాత్రి ఉత్సవాలలో భాగంగా పూల పల్లకి, కీలు గుర్రం ఖర్చులకు కేటాయించాలని, ఆలయ కమిటీ చైర్మన్ రామానంద స్వామిని అన్నదాన ట్రస్ట్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో అన్నదాన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెదేపాలో చేరిన వైసీపీ నాయకులు



మడకశిర మేజర్ న్యూస్ :తెదేపా లోకి వలసల పర్వం కొనసాగుతోంది. శనివారం అగళి మండలానికి చెందిన వైసీపీ నాయకులు పార్టీని వీడి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తెదేపా లోకి చేరారు. స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి వసతి గృహం వద్ద శనివారం వైస్ ఎంపీపీ హేమంత్ రాజ్ ఆధ్వర్యంలో బ్యాడిగేరె ఎంపీటీసీ సురేష్, వార్డ్ మెంబర్ కృష్ణారెడ్డి అదేవిధంగా పలువురు వైసీపీ నాయకులు వీడి తెదేపా లో చేరారు. పార్టీ లో చేరిన నాయకులకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పసుపు కండువా కప్పుతూ, సాధారంగా ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న పాలన మెచ్చి తెదేపా లో చేరామని నాయకులు తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కలిసి కట్టుగా పనిచేస్తూ, నియోజకవర్గ అభివృద్ధి కి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో అగళి మండలం అభివృద్ధి సాధిస్తుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, అగళి జడ్పీటీసీ ఉమేష్, వైస్ ఎంపీపీ హేమంత్ రాజు, బ్యాడిగేరె ఎంపీటీసీ సురేష్, కృష్ణారెడ్డి, కాటప్ప, ఉమేష్, సోమేశ్, బసవరాజు, వన్నేశప్ప, తిప్పేష్, వన్నప్ప, రవి, నాగరాజు, చంద్రప్ప, గిరీష్, పురుషోత్తం, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నకేశవ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



బుక్క పట్నం మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోనే మన రాష్ట్రం స్వర్ణాంధ్ర సాధ్యమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుక్క పట్నం మండలం చంద్రాయణపల్లి కొండపై వెలసిన చెన్నకేశవ స్వామి తడకోత్సవ మహోత్సవ కార్యక్రమానికి శనివారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరై స్వామి వారికి మొక్కు తీర్చుకున్నారు. అంతకు ముందు ఆలయ పూజరులు మాజీ మంత్రి, ఎమ్మెల్యే కి ఉరుములు కొడుతూ అపూర్వ స్వాగతం పలికారు. ఆలయ అర్చకులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, చెన్నకేశవ స్వామి ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో అగ్రగామిగా నిలవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. 2047 స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ఆంధ్రప్రదేశ్ లో ప్రగతి వెలుగులు నింపాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్లిరెడ్డి, టీడీపీ నాయకులు గంగాధర్ , కేశవ ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పాలపాటిదిన్నె ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటిదిన్నె శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయ శుద్ధి, ప్రత్యేక అలంకరణ, అభిషేకాలు అర్చనలు, లతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి ధూప దీప నైవేద్యం సమర్పించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తాదులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ముక్కు బడులు చెల్లించి, తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. భక్తాదులకు ఆలయ ఈవో రవీంద్ర ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాతలు ఆలయ అభివృద్ధికి అన్నదాన కార్యక్రమానికి విరాళం అందజేశారు.

# పిసిపిఎన్డిటి చట్టాన్ని పకడ్బందీగా అమలు పరచాలి

### – జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :పిసిపిఎన్డిటి చట్టాన్ని పకడ్బందీగా అమలు పరచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో వైద్య ఆరోగ్యశాఖ ద్వారా నిర్వహించబడుతున్నటువంటి "పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం" గురించి అనంతపురం జిల్లాకు సరిహద్దు జిల్లాలైనటువంటి బళ్లారి, తుమకూరు, చిత్రదుర్గం జిల్లాల వైద్య అధికారులతో చట్టం అమలు పరచడంలో భాగంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పామిడి మండలంలోని వంకరాజుకాలవ గ్రామ సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కర్ణాటక సరిహద్దు జిల్లాలకు ఆనుకొని ఉన్న మండలాలు అయిన విడపనకల్లు, బొమ్మనహాల్, డి.హీరేహాళ్, గుమ్మగట్ట, బ్రహ్మసముద్రం, కుందుర్పి, కంబదూరు మండలాలలో గర్భస్త పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం పగడ్బందీగా అమలుపరచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా డిఎం. అండ్. హెచ్ఓ డా. ఈబి.దేవి మాట్లాడుతూ కర్ణాటక సరిహద్దు మండలాలలో పిసిపిఎన్డిటి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. ముఖ్యంగా ఆయా మండలాల్లోని కొంతమంది స్కానింగ్ సెంటర్లలో ఆడ బిడ్డ, మగ బిడ్డ అని తెలుసుకోవడం కోసం అటువైపు వెళ్లడం, ఆడబిడ్డ అని తెలిసిన తర్వాత అబార్షన్స్ చేయించుకోవడం జరుగుతున్నందువల్ల దీన్ని అరికట్టడం కోసం ఆడపిల్లల సంరక్షణ కోసం అటు కర్ణాటక సరిహద్దు వైద్య అధికారులతో సమన్వయం చేసుకొని గర్భస్థ గర్భస్త పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పగడ్బందీగా అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న బళ్లారి జిల్లా వైద్య శాఖ అధికారి డా.రమేష్ బాబు, చిత్రదుర్గం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.వేణు ప్రసాద్, తుమకూరు జిల్లా వైద్య శాఖ అధికారి డా.చంద్రశేఖర్ మాట్లాడుతూ గర్భస పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టాన్ని పగడ్బందీగా అమలు పరచడంలో తమ వంతు పూర్తి సహాయ సహకారాలు జిల్లా యంత్రాంగానికి అందిస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి వనజ అక్కమ్మ, వైద్య శాఖ ప్రోగ్రాం అధికారులు డా.యుగంధర్, డా.అనుపమ జేమ్స్, డా.నారాయణస్వామి, డా. రవిశంకర్, ప్రభుత్వ సరోజన ఆసుపత్రి గైనకాలజీ విభాగం హెచ్ఓడి డా.శంషాద్ బేగం, చిన్నపిల్లల విభాగం హెచ్ఓడి డా.రవి కుమార్, డిఐపిఆర్ఓ గురుమూర్తి శెట్టి, డెమో త్యాగరాజు, ఆరోగ్య బోధనా అధికారి గంగాధర్, లీగల్ అడ్వైజర్ ఆశారాణి, లక్ష్మీనారాయణ, విజయ్, వెంకటేష్, కిరణ్, శ్రీకాంత్, కర్ణాటక సరిహద్దు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు, అలాగే స్వచ్ఛంద సంస్థ లైన ఆర్డిటి, హెడ్స్, రెడ్స్ సంస్థల నుండి ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ద్వారానే మహిళా ప్రయాణికులకు భద్రత



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ఆర్టీసీ బస్సుల ద్వారానే మహిళల ప్రయాణాలకు భద్రత లభిస్తుందని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న పేర్కొన్నారు. రహదారి భద్రతా మాసోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం సాయంత్రం పుట్టపర్తి ఆర్టీసీ డిపో ప్రాంగణంలో జరిగిన ప్రమాద రహిత డ్రైవర్ల అభినందన సభలో ఎస్పీ మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుంచి విద్యార్థులు, మహిళల ప్రయాణం ఆర్టీసీ ద్వారానే చేయాలని సూచించారు. ప్రైవేటు వాహనాలతో పాటు ఇతరత్రా వాహనాలలో మహిళలకు రక్షణ లభించడం కష్టమని, ఆర్టీసీ బస్సులలో ఉద్యోగులు నిబద్ధతతో పనిచేసి ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్నారన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలోని కొందరు ఆర్టీసీ డ్రైవర్లు గత 35 సంవత్సరాల సర్వీసులో ఎలాంటి ప్రమాదాలకు చోటు ఇవ్వకుండా విధులు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. జిల్లా ఎస్పీ రత్న తో పాటు జిల్లా ప్రజా రవాణా అధికారి మధుసూదన్, జిల్లా రవాణా శాఖ అధికారి కరుణ సాగర్ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి విశ్వనాథ్, పుట్టపర్తి డిపో మేనేజర్ ఇనయ తుల్లా తదితరులు పలువురు డ్రైవర్లను శాలువాతో కప్పి సన్మానించారు. నెలరోజులపాటు జిల్లాలోని వివిధ ప్రాంతాలలో నిర్వహించిన రహదారి భద్రత మాసోత్సవాలలో పోలీసు అధికారులతో పాటు అగ్నిమాపక, ఎక్సైజ్ శాఖ, పలు శాఖల అధికారులు, పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి ప్రజలలో చైతన్యం కలిగించారన్నారు.

# ప్రజలకు జవాబుదారీగా పని చేద్దాం

### – అర్జీదారులకు వారంలో పరిష్కారం చూపండి – ప్రజా గ్రీవెన్స్ లో అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** ప్రజల సమస్యల పరిష్కారం కోసం మనమంతా జవాబుదారీగా పనిచేద్దామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు సూచించారు. ఐటిఐ కళాశాలలో శనివారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ లో ప్రజల సమస్యలపై ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజా సమ స్యలపై కార్యాల యాల చుట్టూ అదే పనిగా తిప్పుకోవద్దని అధికారులకు సూచించారు. సమస్యలపై ప్రభుత్వ కార్యాల యాల వద్దకు అర్జీదారులు వస్తే వారం లోపు పరిష్కారం చూపాలని ఆదేశించారు. గ్రీవెన్స్ లో ఎక్కువగా భూ వివాదాలు ఎక్కువగా వస్తున్నాయని ఎమ్మె ల్యే అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఆస్తి ప్రజల హక్కు అని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.గ్రీవెన్స్ లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వాటికి పరిష్కారం చూపాలని అధికారులకు కోరారు. కూట మి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తోందని పేర్కొ న్నారు. రాష్ట్రానికి ఐటి పరిశ్రమలు వస్తున్నాయని చెప్పారు. సత్యసాయి జిల్లా లో కీయా లాంటి పరిశ్రమలు రావడం వలన ఎంతో మందికి ఉద్యోగాలు వచ్చా యని తెలిపారు. మన పుట్టపర్తి నియోజకవ ర్గంలో ఐటి పరిశ్రమల ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అందరం కలసి కట్టుగా పుట్టపర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకపోదామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, పుట్టపర్తి నియోజక వర్గంలోని 195 చెరువులు హంద్రీ నీవా నీటితో నింపితే ప్రజల తలరాత మారుతుందని అన్నారు. . ముఖ్యంగా తాగు నీరు, విద్యుత్ రోడ్లు డ్రైనేజీ ఇంటి స్థలాలు, పట్టాలు నూతన గృహాలు పింఛన్లు మంజూరు కు త్వరలో పరిష్కారం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ, డిఎస్పీ విజయ్ కుమార్, సిఐ నరేంద్ర రెడ్డి , నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్,ఎస్సై వెంకటనారాయణ ,తహశీల్దార్ ఆనంద ఆచారీ , ఎంపీడీఓ విల్సన్ , ఇతర శాఖల అధికారులు, ఉద్యోగులు,ప్రజా ప్రతినిధులు ,మండల కన్వీనర్లు జయచంద్ర , మాజీ జడ్పీటీసీ పిట్ట ఓబుల్ రెడ్డి, కన్వీనర్లు గోపాల్ రెడ్డి, మైలే శంకర్ ,టీడీపీ ,జనసేన,బిజెపి పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పరిశుభ్రతే మా ధ్యేయం

**- మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్**




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :**పట్టణ పరిశుభ్రతే మా ధ్యేయము అని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలుచోట్ల ఇంటింటికి చెత్త సేకరణ పై ప్రజలకు అవగాహన సదస్సును తెలియజేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మూడవ శనివారం పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా శానిటరీ ఇన్స్పెక్టర్లకు సచివాలయ ఉద్యోగస్తులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు పట్టణంలో ఎక్కడ కూడా చెత్త లేకుండా చేయాల్సిన బాధ్యత అందరి పైన ఉందని వారు తెలిపారు. ఏ వార్డులోనైనా చెత్త సేకరణ జరగలేదన్న సమాచారం అందితే సచివాలయ ఉద్యోగులతో పాటు శానిటరీ ఇన్స్పెక్టర్ల పైన తగు చర్యలను తీసుకుంటామని వారు హెచ్చరించారు. తదుపరి సిద్దయ్యగుట్ట వద్దగల అన్న క్యాంటీన్ ని వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ భోజనం చేస్తున్న ప్రజలతో నేరుగా మాట్లాడి భోజనం యొక్క రుచి, నాణ్యత ఎలా ఉంది అని వారు అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనాన్ని అన్న క్యాంటీన్ సిబ్బంది తప్పక పంపిణీ చేయాలని, ఎక్కడ ఎటువంటి ఫిర్యాదులు అందకుండా జాగ్రత్తలు వహించాలని వారు తెలిపారు. ప్రతిరోజు పట్టణంలో ఉన్నటువంటి రెండు క్యాంటీన్లలో ఉదయము అల్పాహారం, మధ్యాహ్నము, రాత్రి భోజనమును 350 మందికి పైగా పేద ప్రజలు భోజనం చేయడం నిజంగా సంతోషిదాయకమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు సామ్సంగ్, కేశవ, మేస్త్రీలు, సచివాలయ శానిటరీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పరిసరాలలో చెత్తా చెదారం..ఆరోగ్యంపై దుష్ప్రభావం



**గోరంట్ల, మేజర్ న్యూస్** :పరిసరాలలో చెత్త చదరం వేయడం వల్ల మన ఆరోగ్యం పై యానలేని చింత కల్గిస్తుందని అన్నారు. స్వర్ణంధ్ర స్వచ్చ ఆంధ్ర కార్యక్రమం భాగంగా ప్రజాప్రతినిధులు అధికారులు కలసి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని,రోడ్లపై, మురికి కాలువలలో చెత్తాచెదారం వేయడం వల్ల రోగాలు ప్రబలి మానవాళికి ముప్పు ఏర్పడుతుందని తెలిపారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించి, మానవహారం, ప్రతిజ్ఞా కార్య క్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నరేంద్ర కుమార్ పంచాయితీ కార్యదర్శి సుబ్రమణ్యం, సంజయ్ కుమార్ నాయక్, బిజెపి, టిడిపి, జనసేన కూటమి నాయకులు, టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్, పట్టణ కన్వీనర్ రఘునాథ్ పచ్చ అశోక్ రెడ్డి, మాజీ కన్వీనర్ రాజారెడ్డి అనుమాలు హరి ప్రకాష్ నిమ్మల శ్రీధర్ రూషబా దేవుడు బిజెపి మండల కన్వీనర్ బోయ లక్ష్మీనారాయణ, జనసేన మండల కన్వీనర్ సంతోష్ , బిజెపి నాయకులు మేదర శ్రీనివాసులు, వేణుగోపాల్ రాయల్, జయరామ్, మాజీ వార్డు సభ్యులు నాగరాజు, శ్రీనివాసులు, జనసేన సురేష్, కుమార్, చాకల రామచంద్ర, బొబ్బిలి రామ్మోహన్, ప్రభాకర్, కావేరి, కలీమ్ ఖాన్, అజుమూతుళ్ళ సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రొద్దం ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధి చేస్తాం - ఎంపీ



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధి చేస్తామని హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారథి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బి.కె పార్థసారథి, బెల్ కంపెనీ అధికారులు సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలోని గదులను, సిబ్బంది నివసించే క్వార్టర్స్ లను క్షుణ్ణంగా పరిశీలించి డాక్టర్ సోమశేఖర్ తో అక్కడున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బి.కె పార్థసారథి మాట్లాడుతూ శిథిలావస్థలో చేరుకున్న ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధిపై బెల్ కంపెనీ యాజమాన్యులతో చర్చించామని ఆయన తెలిపారు. అన్ని రకాల వసతులు కల్పించాలని వారిని కోరారు. ప్రజలు ఆరోగ్య సమస్యలపై ఇతర పట్టణాలకు వెళ్లకుండా అన్ని రకాల వైద్య సదుపాయాలు కల్పించి మరింత అభివృద్ధి చేస్తామని బికె తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, అధికార ప్రతినిధి నరసింహులు నాయకులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులలో దర్యాప్తు వేగవంతం చేయాలి : ఎస్పీ వి.రత్న




**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లాలో పెండింగ్ కేసుల లో దర్యాప్తును వేగవంతం చేయడంతో రాత్రి వేళల్లో బిట్స్ ను బాగా పెంచడంతో పాటు గ్రామాలకు వెళ్లి పల్లెనిద్రలు చేపట్టాలని జిల్లా ఎస్పీ వి.రత్న సూచించారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా డిఎస్పీలు, సీఐల తో జిల్లాలోని ముఖ్యమైన కేసులు గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎస్సీ, ఎస్టీ, ఫోక్సో, మర్డర్, రౌడీ షీటర్ల, పొలిటికల్ కేసుల గురించి జిల్లా ఎస్పీ నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సబ్ డివిజన్లో వారిగా కేసులపై సమీక్షించారు. ఇప్పటికే ముద్దాయిలు అరెస్ట్ అయిన కేసులలో త్వరిత గతిన ఛార్జ్ షీట్ దాఖలు చేసి, భాదితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ కేసులు ఈనెల ఆఖరికి పూర్తి చేయాలని ఆదేశించారు. మహిళల బాలికల భద్రతపై ప్రత్యేక దృష్టి చూపించి నూతన ప్రణాళికల రూపొందించాలన్నారు. బిట్స్ ను పెంచి ప్రతిరోజు వాహనాలు తనిఖీలు చేపట్టాలని గ్రామాలను సందర్శించి అక్కడ ఉన్న పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకొని ఎటువంటి తగాదాలు, నేరాలు జరగకుండా చూడాలన్నారు. ప్రతివారం ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పై ద్రుష్టి కేంద్రకరించి, గ్యాంబ్లింగ్ మట్కా శిబిరాల పైన, తగిన చర్యలు తీసుకోవడంతో పాటు ఓపెన్ డ్రింకింగ్ పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సబ్ డివిజన్లో రౌడీ షీటర్స్ ఎంతమంది ఉన్నారు వారి యొక్క ప్రవర్తన నడవడికపై దృష్టి సారించాలన్నారు. సీసీ కెమెరాలు ప్రతి ఒక్కరు ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలన్నారు. లోకాదాలత్ కేసులపై దృష్టి సారించి పరిష్కారమయ్యే కేసులపై దృష్టి పెట్టాలన్నారు. రాత్రి వేళల్లో గస్తీ విధుల్లో అప్రమత్తంగా తిరుగుతూ పాత నేరస్థులను తనిఖీ చేసి నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, డి సి ఆర్ బి సి ఐ శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్, ఐటి కోర్ ఇన్చార్జ్ సుదర్శన్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రిప్ పరికరాలపై రైతులకు అవగాహన



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మలసముద్రం గ్రామ పంచాయతీ సర్పంచ్ సువర్ణమ్మ - అశ్వర్థ రెడ్డి పారాగన్ ఆధ్వర్యంలో డ్రీప్ పరికలపై మలసముద్రం పంచాయతీ రైతు లకు ఇరిగేషన్ ప్రవేట్ లిమిటెడ్ ల ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తక్కువ నీటితో ఎక్కువ వ్యసాయం చేయాల్సిన రైతులు, డ్రిప్ పరికరాలు కావలసిన రైతులు ఈ కంపెనీ సిబ్బంది వద్ద సచివాలయంలో సంప్రదించి అప్లై చేసుకోవలసిందిగా కోరుచున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ సుదర్శన్, పారాగన్ స్టేట్ కో ఆర్డినేటర్ లు సురేంద్ర నాథ్ రెడ్డి, మరియు ఏరియా మేనేజర్ నాగరాజు, ఒడిసి చిరంజీవి,డీలర్ పి. జయరాములు మరియు అగ్రికల్చర్ మరియు హార్టికల్చర్ అధికారిని పుష్పావతి మరియు ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, రైతు సోదరులు మరియు ప్రజాప్రతినిధులు, మలసముద్రం పంచాయతీ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి భాధ్యత




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల నందు మొదటగా విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి, కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రిన్సిపల్ కరణం హర్ష వర్ధన్ అధ్యక్షతన, అధ్యాపకులు , విద్యార్థుల బృందం కలిసి స్వచ్ఛ్ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించడం జరిగింది అని వారు తెలిపారు.. కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ రెడ్డి, పర్యావరణం పరిశుభ్రత గురించి, విద్యార్థులక్కు, అవగాహన కల్పించారు. ఆ తర్వాత జరిగిన క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి రమేష్, విద్యార్థులు మరియు అధ్యాపకులు అందరూ పాల్గొని కళాశాల ఆవరణంలో ఉన్న చెత్తను తొలగించి, చెట్లకు పాదులు చేసి నీరు పట్టారు.

## పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

**- సర్పంచ్ నరసింహులు**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** స్వచ్ఛఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా మాగే చెరువు పంచాయితీ లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ప్రజలు ఆరోగ్యంగా ఉండవచ్చని మాగే చెరువు సర్పంచ్ నరసింహులు పేర్కొన్నారు. శనివారం పంచాయతీలో ప్రతి ఇంటిదగ్గరి వెళ్లి పరిసరాల శుభ్రత గురించి తెలియజేస్తు ప్రతి ఒక్కరు స్వచ్ఛభారత్ లో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షులు ఎం. తిమ్మయ్య, ఉపాధ్యక్షుడు కే తిమ్మయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటేశులు, భాస్కర్, డీలర్ ఆనంద్, కొల్లాప్ప, అంజి, గ్రామ ప్రజలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ వార్డ్ మెంబర్ పార్థివ దేహానికి నివాళులు

**-రూ.30000ల ఆర్థిక సాయం**



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : పట్టణంలోని మారుతి నగర్ కాలనీ కి చెందిన టిడిపి నాయకుడు, మాజీ వార్డు మెంబర్ బోయ గోపి నిన్నటి దినం విజయవాడ ఆస్పత్రి నందు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మంత్రి సవితమ్మ బోయ గోపి మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేయడం జరిగింది. విజయవాడ ఆస్పత్రి నుంచి నిన్నటి దినం పెనుకొండకి పార్థీవదేహాన్ని తరలించేందుకు మంత్రి సవితమ్మ ప్రైవేటు అంబులెన్స్ వాహనానికి 30,000 రుపాయలు కేటాయించి పంపించడం జరిగింది. ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ ఈరోజు పెనుకొండ పట్టణంలోని మారుతి నగర్ కాలనీలో బోయ గోపి యొక్క పార్థీవదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి, టిడిపి పార్టీ జెండా కప్పి, నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు, తెదేపా పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, త్రివేంద్ర, మణి, లక్ష్మి దేవమ్మ, శ్రీదేవి, కరికర ఖన్నా, కడ్డీలు రవి, చెంద్రాయుడు, బండా నూర్, సోము, శ్రీకాంత్, బాబి రెడ్డి, గోపాల్ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లేపాక్షిలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం



లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి స్థానిక బస్టాండ్ ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా స్కూల్ పిల్లలు ద్వారా ర్యాలీ నిర్వహించడం బస్టాండ్ దగ్గర ప్రతిజ్ఞ చేయడం చెత్త నుండి సంపద తయారీ కేం ద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ముఖ్యంగా ప్రతి కార్యాల యం, స్కూల్లో ప్రతి ఒక్కరూ పాటించే నియమాలు తెలిపి హానికరం తడి చెత్త పొడి చెత్త హానికరం చెత్త వేరు చేసి క్లాప్ మిత్ర ల ద్వారా సేకరించి చెత్త కేంద్రానికి తరలించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో లేపాక్షి ఎంపీడీఓ నరసింహమూర్తి, స్థానిక సర్పంచ్ ఆదినారాయణ, ఈ ఓ ఆర్ డి ఆనంద్ కుమార్, ఆర్ డబ్ల్యు ఎస్ సిబ్బంది, సచివాలయం ఉద్యోగులు ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయండి..

### – లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్



హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కార్యాలయంలో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ కి లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ ఆలయ కార్య నిర్వహణ అధికారి నరసింహమూర్తి ఆలయ సిబ్బంది మహాశివరాత్రి ఆహ్వాన పత్రికలను అందజేసి కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది. ఈ ఏడాది లేపాక్షి పురవీధుల గుండా ఊరేగే శివపార్వతుల బ్రహ్మరథోత్సవాన్ని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని చైర్మన్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్ తెలుగుదేశం నాయకులు దుర్గా నాని పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తరలిస్తున్న 3 ట్రాక్టర్లు జప్తు



పరిగి మేజర్ న్యూస్:మండలంలోని శాసనకోట పెన్నానది పరివాహక ప్రాంతంలో అక్రమంగా ఇసుక రవాణా జరుగుతుందన్న సమాచారంతో నిఘా ఏర్పాటు చేసిన ఎస్ఐ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మూడు ట్రాక్టర్లను ఎస్ఐ రంగడు యాదవ్ అదుపులోకి తీసుకొని స్టేషన్కు తరలించారు. అనంతరం ఎస్ఐ రంగడు యాదవ్ మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని హెచ్చరించారు. జప్తు చేసిన ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులకు సిఫారస్సు చేసామని తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి..

### – ఎంపీడీవో పూల రెడ్డప్ప

తనకల్లు, మేజర్ న్యూస్ : ఆరోగ్యకరమైన జీవన శైలిని కొనసాగాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో పూల రెడ్డప్ప పేర్కొ న్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి డంపింగ్ యార్డ్ వరకు అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో పూల రెడ్డప్ప మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో కపోతే వివిధ రోగాలు వచ్చే ప్రమాదం ఉందని కాళీ ప్రాంతాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీ అందరి పైన ఉందన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు రాష్ట్ర ప్రభు త్వం స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా పనిచేస్తున్నారని, అందుకు ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో మూడో శని వారం కార్యాలయ శుభ్రత పాటించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్లాస్టిక్ నియం త్రించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం జయంతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ కార్యదర్శులకు జీతాలు చెల్లించాలని విన్నపం..

నల్లమాడ, మేజర్ న్యూస్: ఉమ్మడి జిల్లాలోని పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శులకు గత ఐదు నెలలుగా 66 మందికి జీతాలు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామమోహన్ పేర్కొన్నారు. గ్రేడ్ -5 ఉద్యోగులుగా పదోన్నతులు క కల్పిం చడంతో సమస్య మొదలైందని పదోన్నత కల్పించడం మంచిదే అయినా అందులో ఇచ్చిన జీవో అనేక ఒడిదుడుకులను కలిగి ఉండడంతో 66 మందికి గత 5 నెలల నుండి జీతాలు రాక జిల్లా ఉన్నత స్థాయి అధికారులు చుట్టూ తిరిగిన ఫలితం లేకుండా పోయిందని రాష్ట్ర స్థాయిలో ఉన్న సంబంధిత అధికారులు జిల్లా స్థాయి అధికారులు చొరవ చూపి పంచాయతీ కార్యదర్శులకు జీతాలు వచ్చే విధంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొంటున్నారు. దీనివలన పంచాయతీలలో జీతాలు పొందడానికి అనేక రకాలుగా ఇబ్బందులకు గురి కావాల్సిన దుస్థితి నెలకొంటుందని వీటిని ఉన్నతాధికారులు గుర్తించి పంచాయతీ కార్యదర్శులకు జీతాలు మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పంచాయతీ రాజ్ కమిషనర్ ఇతర అధికారులు పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. గ్రామాలలో మౌలిక వసతులు కల్పించేందుకు నిత్యం అందు బాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేయడం జరుగుతుందన్నారు. అందుచేత జీతాలు రాకపోవడంతో ప్రైవే ట్ వ్యక్తుల వద్ద అప్పులు చేసి కుటుంబాలు పోషించాల్సిన దుర్భర పరిస్థితి నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓవైపు అప్పులు ఇచ్చినవారు డబ్బులు చెల్లించాలని ఒత్తిళ్లు మరోవైపు పిల్లల కాన్వెంట్ ఫీజులు ఇతరత్రా సమస్యలతో భారంగా మారాయని వెంటనే వీటిని గుర్తించి పంచాయతీ కార్యదర్శులు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విన్నవించు కుంటున్నారు.

## నిర్లక్ష్యాన్ని వీడి జీవితాన్ని కాపాడుకోవాలి

### – రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపులో ఎమ్మెల్యే కందికుంట



కదిరి, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ జీవితం లో ఆరోగ్యంతో పాటు జీవితాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత కలిగి ఉండాలని స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఆర్టీవో శ్రీనివాసులు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రతా వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, టిడిపి నాయకులు వాల్మీకి పవన్ కుమార్ రెడ్డి, ఆర్డీవో వీవీఎస్ శర్మలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీతో పాటు సమాజ హితం కోరి కూటమి ప్రభుత్వం గత నెల రోజులుగా రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్ర మాలను నిర్వహించింది కావున ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని తెలిపారు. పోలీస్ అధికారులు జరిమానాలు విధిస్తారని కాకుండా డ్రైవింగ్ సమయంలో అప్రమత్తంగా ఉంటూ స్వీయ భద్రతతో పాటు ఎల్లవేళలా వారి కుటుంబ సభ్యులను గుర్తుంచుకోవాలని డ్రైవర్లకు సూచిం చారు. మీ జీవితం మీ కుటుంబ సభ్యులకు చాలా విలువైనది కావున ఎలాంటి ప్రమాదాలకు గురి కాకుండా నిరంతరం ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని కోరుకుం టున్నారన్నారు. వాహనాలు నడుపుతున్న సమయంలో నిర్లక్ష్యపు ధోరణి వీడుతూ అలసత్వం ప్రదర్శించకుండా రోడ్డు భద్రతా ప్రమాణా లను పాటిస్తే జీవితమంతా ఆరోగ్యంతో పాటు ఆనందంగా గడుపుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై బాబ్జాన్, ఆటో డ్రైవర్లు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా ధ్వజ స్తంభ ప్రతిష్ట



పామిడి, మేజర్ న్యూస్ మండలంలోని అనుంపల్లి గ్రామం ఆటవీ ప్రాంతంలో వెలసిన వీర ముసలమ్మ ఆలయ ధ్వజస్థంభ ప్రతిష్ఠ శనివారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రాతఃకాల పూజ, అభిషేకము, హెూమమములు, గర్త పూజ, యంత్ర ప్రతిష్ఠ ధ్వజ ప్రతిష్ట, శిఖర కళశ ప్రతిష్ఠ, బింబ కళాన్యాసములు, బలి హరణము, పూర్ణాహుతి, కళ శోద్వాసణ, గోపుర సంప్రోక్షణ, మహా మంగళ హారతి కార్యక్రమాలు చేపట్టారు. భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. ఈ వేడుకలకు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, టీడీపీ మ ండల కన్వీనర్ ముసలిరెడ్డి, టీడీపీ నాయకులు ఇల్లూరు రామాంజనేయులు, సోమ నాథ్ రెడ్డి, రాజు, శివశంకర్, రాజు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## బండమీదపల్లిలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం సీ.బండమీదపల్లి గ్రామంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో శు భ్రం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తడి చెత్త,పొడి చెత్త వేరు చేసి చెత్త బండి వచ్చినప్పుడు వేస్తే ఎరువుల తయారు చేసేందుకు వీలుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, టిడిపి నాయకులు కాయల రమణ యాదవ్, వెంకటరాముడు, కాయల జయరాముడు గొల్ల రామన్న, చెన్నయ్య, ప్రతాప్ ,రాముడు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోలు తీయించుకోవడానికి కార్యక్రమం..!

### అధికారుల తీరుపై ఆశ్చర్యం..

పుట్టపర్తి. మేజర్ న్యూస్: స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తమ కార్యాలయ ప్రాంగణాలలో చెత్తను ఊడ్చి, మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టగా, జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో పర్యాటకశాఖ అధికారులు ఫోటో కోసం కార్యక్రమం నిర్వహించడం గమనార్హం. జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని సాయి ఆరామం నందు పర్యాటక అధికారులు తాము కూడా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించినట్టు ఫోటోలకు ఫోజులు ఇచ్చి కార్యక్రమాన్ని మమ అనిపించారు. పర్యాటశాఖ మేనేజర్ ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం అక్కడ పనిచేసే ముగ్గురు వ్యక్తులతో కలసి స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఫోటోలు తీయించుకొని వెళ్లిపోవడం ఆశ్చర్యం కలిగించింది. ఫోటో కోసమే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు ప్రవర్తించడం గమనార్హం. ఏవైనా ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించాల్సిన అధికారులు, ప్రైవేటు వ్యక్తులకు అద్దెకు ఇచ్చిన ఈ ప్రాంగణంలో ఫోటోల కోసం కార్యక్రమం నిర్వహించడం పై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి.



# సైబర్ మోసాలపై జిల్లా ఎస్పీ సమరం..

## - సైబర్ నేరాల కట్టడికి ప్రజల్లో అవగాహన తేవడమే ధ్యేయం

## - ప్రజల్లో అవగాహన తేవడానికి టాంటాం ఆటోలను ప్రారంభించిన ఎస్పీ పి.జగదీష్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** సైబర్ సురక్ష (మన భద్రత... మన బాధ్యత) లో భాగంగా జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాం. ఈనెల 13 వ తేదీన 3 డిజిటల్ వాహనాలు ప్రారంభించి సైబర్ మోసాలు ఎలా జరుగుతాయి, వాటికి అడ్డుకట్ట వేయాలంటే ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలో సూచించే వీడియోలను డిస్ప్లే చేస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్నాం. అనంతపురం జిల్లా కేంద్రంలో నిన్న, మొన్న సుమారు 10 వేల మంది ఆడియన్స్ కు రీచ్ అయ్యేలా ఈ వాహనాలు పంపి సైబర్ నేరాలపై అవగాహన చేశాం. తాజాగా... సైబర్ సురక్ష కార్యక్రమంలో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టి జిల్లా అంతటా టాంటాం ఆటోలను తిప్పేలా ఉపక్రమించాం. మంచి చదువరులు, నిరక్షరాస్యులు మరియు పిల్లలు, పెద్దలు, వృద్ధులు... ఇలా అన్ని వర్గాల ప్రజలలో చైతన్యం చేయడమే జిల్లా పోలీస్ లక్ష్యం. పనుల్లో నిమగ్నమై తీరిక లేక డిజిటల్



వాహనాలు ద్వారా ప్రదర్శించే వీడియోలు చూడలేని వారి కోసం టాంటాం ఆటోల ద్వారా ఆడియో వాయిస్ విన్పించి చైతన్యం చేయాలన్నదే ఆకాంక్ష. పబ్లిక్ రీడ్రస్సెల్ సిస్టం ఆటోలలో ఉంచి గ్రామాలు, మండల కేంద్రాలు, మున్సిపట్టణాలలో తిప్పి సైబర్ నేరాల అప్రమత్తతపై ప్రజలకు వాయిస్ విన్పించేలా చర్యలు తీసుకున్నాం. సాధారణ నేరాలలో పోయే సొత్తుల విలువ కంటే అధిక రెట్లు సైబర్ నేరాలలో ప్రజలు డబ్బు పోగొట్టుకుంటున్నారు. చాలా సైబర్ నేరాలు జరిగిన తీరును విశ్లేషిస్తే ప్రధానంగా ప్రజల్లో



అవగాహన లేకపోవడం, దురాశల వల్లే ఈ నేరాలు చోటు చేసుకుంటున్నట్లు అవగతమయ్యింది. అందుకే విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టి ప్రజల్ని సైబర్ నేరాల బారిన పడకుండా చైతన్యం చేస్తాం. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సి.ఐ లు ధరణీకిశోర్, రాజేంద్ర నాథ్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, శాంతిలాల్, కనుమూరి సాయినాథ్ , శేఖర్, రఘు ప్రసాద్, ఆర్ ఐ రాముడు, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# మున్సిపల్ అధికారులు బాధ్యతగా పనిచేయండి

## - ఎమ్మెల్యే పల్లె సింధూర

పుట్టపర్తి మేజర్ న్యూస్: పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర మున్సిపల్ అధికారులకు సూచించారు. శనివారం జరిగిన పుట్టపర్తి మున్సిపల్ అత్యవసర కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే పల్లె సింధూర హాజరై అధికారులకు పను సూచనలు చేశారు. ఈ ఏడాదినవంబర్ లో జరిగే శ్రీ సత్య సాయిబాబా శత జయంతి వేడుకలకు పుట్టపర్తి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులకు ఆదేశించారు. మున్సిపాలిటీలో వీధిలైట్లు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. శ్రీ సత్య సాయి బాబా జయంతి వేడుకలకు సుమారు 135 దేశాల నుంచి భక్తులు వచ్చే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా సౌకర్యాలు సమకూర్చాలన్నారు. మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజాభివృద్ధికి పాటుపడాలని కోరారు. కొంతమంది అధికారుల అలసత్వం వల్ల పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధి కుంటుపడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిత్రావతి నది సుందరీకరణకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. చిత్రావతి నదిలో సత్య



సాయిబాబా విగ్రహాన్ని నెలకొల్పే విధంగా ఏర్పాట్లు సత్వరమే చేయాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డుల్లో ఎక్కడ త్రాగునీరు, వీధి దీపాలు, రహదారులు లేవని మాట ప్రజల నుంచి రాకూడదని అధికార యంత్రాంగానికి సూచించారు. కర్ణాటక నాగేపల్లి నుంచి చిత్రావతి బ్రిడ్జి మీదుగా సాయి నగర్ పడమర గేటు వరకు రహదారి వెడల్పు కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. పడమర గేట్ నుంచి కమ్మవారిపల్లి సర్కిల్ ,పుట్టపర్తి ప్రధాన రహదారి సమీపంలోని పెట్రోల్ బంకు వరకు తారు రోడ్డును వేయించాలన్నారు. మున్సిపల్ వాహనాలకు వెంటనే మరమ్మతు చేసి ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమాన్ని అమలు చేయాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో చెత్త సేకరణ అస్తవ్యస్తంగా సాగిందని అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పుట్టపర్తి ప్రధాన రహదారిపై మురుగు నీరు పారకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర సూచించారు. మనమందరం కలిసికట్టుగా పుట్టపర్తి అభివృద్ధికి పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.

# ఇసుకదందాలో ఎత్తుగడలు..!

## - అధికారులను ఏ మార్చడానికి దంపింగ్ స్థలాల్లో మార్పులు

రాయదుర్గం, మేజర్ న్యూస్: నియోజకవర్గంలో ఇసుక మాఫియా కొత్తకొత్త ఎత్తుగడలు వేస్తూ, దందా కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా డి.హీరేహాళ్ మండలంలో ఇసుకదందా మూడు ట్రిప్పర్లు. ఆరు ట్రాక్టర్లుగా కొనసాగుతోంది. మండలంలోని ఓబుళాపురం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఇసుక దందాలో పెట్రేగి పోతున్నారు. గ్రామంలోనే దంపింగ్ చేసి ఇసుక తరలిస్తున్న వ్యాపారులపై ఈనెల 13వ తేదీన పేర్లతో సహా " నేటి దినపత్రిక సూర్య" వెలుగులోకి తెచ్చింది. దీంతో ఆ ఇరువురు వ్యాపారులు తమ అతి తెలివిని ఉపయోగించారు. స్థలాలు మార్చి దంపింగ్ చేసి, రాత్రికి రాత్రి కర్నాటకకు తరలించవచ్చని భావించారు. అనుకున్నదే తడవుగా ఆ ఆలోచనను అమలు చేశారు. ఇదివరకు గ్రామంలో చేసిన దంపింగ్ జోలికి వెళ్లకుండా హిర్దేహాళ్ నుండి బళ్లారి కి పోవు ప్రధాన రహదారి లో సర్వే నెంబర్ 363,364 లో దంపింగ్ చేశారు. అక్కడి నుండి రాత్రివేళల్లో కర్నాటకకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇసుకాసురుల పై నిఘా ఉంచి, చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి మరి. ఈ విషయం పై రూరల్ సీఐ వెంకటరమణను వివరణ కోరగా 363,364 సర్వే నెంబర్లలో ఇసుక దంపింగ్ ఉన్నట్లు డీఎస్పీ దృష్టికి వెళ్లిందని, ఆ దంపింగ్ లను వెంటనే సీజ్ చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ఆయన ఆదేశాలతో ఇసుక దంపింగ్ లను సీజ్ చేసినట్లు రూరల్ సీఐ వివరణ ఇచ్చారు.



దంపింగ్ చేసిన ఇసుక

# నసనకోట ఎంజెపి పాఠశాల అప్ గ్రేడ్‌పై హర్షాతిరేకాలు..

## - చంద్రబాబు, పరిటాల సునీతతో పాటు పలువురి చిత్రపటాలకు పాలాభిషేకం..

**రామగిరి మేజర్ న్యూస్:** మండలంలోని నసనకోట ఎంజెపి గురుకుల పాఠశాలను జూనియర్ కళాశాలకు అప్ గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీ సంక్షేమశాఖ సమీక్షా సమావేశంలో నసనకోట ఎంజేపీ గురుకుల పాఠశాలను అప్ గ్రేడ్ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు చెబుతూ శనివారం పాఠశాలలో పాలాభిషేకం నిర్వహించారు. థాంక్యూ సీఎం సార్.. థాంక్యూ సునీత మేడం అంటూ విద్యార్థుల హర్షధ్వానాలతో మారు మోగింది. విద్యార్థులు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర, ఎమ్మెల్యే పరిటాల సునీత చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. . ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పాఠశాల



జూనియర్ కళాశాలగా అప్ గ్రేజ్ కావడం వెనుక ఎమ్మెల్యే పరిటాల సునీత కృషి ఉందన్నారు. దీనిపై గతంలో ఎమ్మెల్యే సునీత ముఖ్యమంత్రి చంద్రబాబు, బీసీ సంక్షేమ మంత్రి సవిత, ఇతర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారన్నారు. అందుకే దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి.. ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. ఈ ప్రాంత ప్రజలు, విద్యార్థులు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను ఎప్పటికీ మరువలేమన్నారు. గతంలో పరిటాల రవీంద్ర కృషితో



ఈ ప్రాంతానికి పాఠశాలలు వచ్చా యని.. ఇప్పుడు ఆయన సతీ మణి సునీత కృషితో ఆడ పిల్లలు ఇంటర్మీడియట్ వరకు స్థానికంగా చదువుకునే అవకాశం దక్కుతోందన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంజేపీ పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, టీడీపీ సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు, తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సుగుణ, గంగంపల్లి టిడిపి నాయకులు గంగాధర్, నరసింహులు నాయకులు పాల్గొన్నారు.

# పేదలకు పక్కాగృహాలు ప్రభుత్వమే నిర్మించాలి

**-సిపిఐ నియోజవర్గ కార్యదర్శి ముసుగు మధు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని పేదలకు గ్రామాలలో మూడు సెంట్లు, గ్రామాలలో రెండు సెంట్లు స్థలాలు ఇవ్వాలని సిపిఐ ధర్మవరం నియోజకవర్గం కార్యదర్శి ముసుగు మధు తెలిపారు. ఈ సందర్భంగ పట్టణంలో స్థానిక ఎన్జీవోస్ నందు సిపిఐ ధర్మవరం టౌన్, రూరల్ మండల శాఖా కార్యదర్శుల, సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు హాజరు కావడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ పట్టణ కార్యదర్శి రవి అధ్యక్షత వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట నారాయణ, యువజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి రాజా, మహిళా సమైక్య అధ్యక్ష కార్యదర్శులు లలితమ్మ, లింగమ్మ, భవాని, నారాయణమ్మ, సిపిఐ పట్టణ నాయకులు శ్రీధర్, ఆదెప్ప, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి మధు మాట్లాడుతూ పట్టణంలో 40 వార్డుల్లో, గ్రామాలలో చాలామంది పేదలు స్థలాలు లేక ఇంటి నిర్మాణినికి లబ్ధిదారుల దగ్గర నగదు లేక ప్రభుత్వము ఇచ్చేనగదు మెత్తము సరిపోక, అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు అని తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి లబ్ధిదారులకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు ప్రకారం కాపురాలకు అనుగుణంగా ఉండే స్థలాలను ఎంపిక చేసి ప్రభుత్వ స్థలాలు కానీ, ప్రైవేటు స్థలాలు కానీ గుర్తించి వారికి స్థలాలు ఇచ్చి ప్రభుత్వమే గృహ నిర్మాణానికి 5 లక్షలు రూపాయలు ఇస్తూ కంకర, సిమెంట్, ఇనుము వస్తువులను ఉచితంగా అందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ద్వారా డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఇంటి స్థలాల కోసం భవిష్యత్తులో కూడా పోరాటాలు, సమస్యలు పరిష్కరించే అయేంతవరకు, మా పోరాటాలు ఆగవని తెలిపారు.

## వీర సైనికులకు ఘన నివాళులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పుల్వామా దాడిలో మృతి చెందిన వీర సైనికులకు పట్టణంలోని ఆదర్శ సేవా సంఘం, ఆదర్శ పార్కు కమిటీ వారు ఘనంగా నివాళులు అర్పించడం జరిగిందని అధ్యక్షులు కృష్ణమూర్తి, చెన్న సూర్యప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద అధిక సంఖ్యలో ప్రజలతో పాటు కమిటీ వారు పూలు వేసి ఘనంగా నివాళులు అర్పిస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని దైవ ప్రార్థన చేశారు. అనంతరం కృష్ణమూర్తి, చెన్న సూర్య ప్రకాష్, మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన వీర సైనికులను సంస్కరణ, గుర్తుంచుకోవలసిన అవసరం దేశ ప్రజలందరికీ ఉందని తెలిపారు. అనంతరం పట్టణంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. అందుకే ఈరోజును బ్లాక్ డే గా పిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుద్దిటి నాగార్జున, నాగభూషణం, మారుతి కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం




**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పరిసరాల పరిశుభ్రత పైనే ఆరోగ్యం పరిరక్షణ ఉంటుందని అన్నారు. మాలసముద్రం సర్పంచ్ సువర్ణ అశ్వార్థరెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. శనివారం గోరంట్ల మండలంలోని మలసముద్రం పంచాయతీ సర్పంచ్ సువర్ణ-అశ్వర్థ రెడ్డి ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర మలసముద్రం సచివాలయంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని వారు కోరారు. అనంతరం ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు మలసముద్రం పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమాలకు
## హాజరైన మాజీ మంత్రి, ఎమ్మెల్సీ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం మల్లాపల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకుడు గోపాలాచారి కుమార్తై వివాహ కార్యక్రమం మినీ వాసవి కళ్యాణ మండపంలో జరుగుతుండగా మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే గోరంట్ల మండలం వానవోలు గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెసు పార్టీ యువ కార్యకర్త బుట్టన్న గారి నరసింహప్ప కుమారుడు నారాయణస్వామి వివాహ కార్యక్రమానికి మల్లాపల్లి రాధాకృష్ణ కళ్యాణ మండపంలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బోయ మంగమ్మ, గోరంట్ల మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు వరం
## ఏంజెల్ సేవింగ్స్ ఖాతా

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** క్యాన్సర్ మహమ్మారి మహిళల జీవీతాలను నాశనం చేస్తోందని, అభంశుభం తెలియని ఆడవారు క్యాన్సర్ కోరల్లో చిక్కుకుంటున్నారని స్థానిక కెనెరాబ్యాంకు మేనేజర్ గంగాధర్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ సర్కిల్ లో శనివారం రోడ్ షో నిర్వహించారు. ముఖ్యంగా హాజరైన తిరుపతి సర్కిల్ ఆఫీసర్ రమ్యా మాట్లాడుతు మహిళకు క్యాన్సర్ వస్తే చాలా మంది ఆర్థికంగ ఇబ్బంది పడుతున్నారని, కేవలం క్యాన్సర్ చికిత్స కోసం రూ. 10లక్షల వరకు ఇన్సురెన్స్ పొందవచ్చున్నారూ. అంతె కాకూండ వ్యక్తిగత రోడ్డు ప్రమాదంకు 26 లక్షల ఇన్సురెన్స్ సదుపాయం ఉందన్నారూ ప్రతి ఆడపిల్ల ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని క్యాన్సర్ ను జయించవచ్చుని వివారించారు.

**టర్మ్ డిపాజిట్ చేయండి.. అధిక వడ్డి పొందండి** :. కెనరాబ్యాంక్ మేనేజర్ గంగాధర్ మాట్లాడుతు సూపర్ సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక డిపాజిట్ 444 రోజులు డిపాజిట్ కు 8%, 2 నుండి 3 సంవత్సరాలకు 7.80%, 3 నుండి 5 సం?లకు 7.90% వడ్డి పొందండి అన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పలువురికి కరపత్రాలు, కెనెరాబ్యాంకు క్యాలెండర్ అందించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సురేష్ కుమార్, తిరుపతి సర్కిల్ ఆఫిసర్ శ్రీరమ్యా, రీజనల్ ఆఫిసర్ వెంకయ్య, మేనేజర్ సురేష్ కుమార్, సెక్యూరిటీ కేశవ్, సిబ్బంది పాల్గోన్నారు.



## విద్యారంగంపై అధికారుల వైఖరి మారలేదు?

**-కోనంకి అశోక్ కుమార్ ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు.**



**రామగిరి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ప్రభుత్వాలు మారినా ఉపాధ్యా యులు మరియు విద్యారంగం పై అధికారుల వైఖరి ఏమాత్రం మారలేదని..? ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్ కుమార్ అన్నారు. శనివారం కోనంకి అశోక్ కుమార్ మాట్లాడుతూ సాయంత్రం 5 గంటల ముప్పై నిమిషాల వరకు క్లస్టర్ సమావేశాలు పెట్టడం వలన సుదూరప్రాంతాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు రవాణాసౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారని అదేవిధంగా 12 గంటలకే విద్యార్థులను ఇంటికి పంపడం వలన పనులకు వెళ్ళిన తల్లిదండ్రులు ఇంటివద్ద లేకపోవడం వలన పిల్లలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు ఉపాధ్యాయులను వేధింపులకు గురిచేయడాన్ని మానుకోవాలని డిమాండ్ చేశారు, లేనియెడల ఏపీటీఎఫ్ అధ్వర్యంలో పెద్దయెత్తున ఉద్యమిస్తామని అన్నారు.

## న్యూ డెమోక్రసీ పార్టీల విలీన సభను విజయవంతం చేయండి




**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో శనివారం న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో విజయవాడలో ఈ నెల 23వ తారీఖున ఎంబీ భవన్ ఆడిటోరియంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రెండు పార్టీల విలీన సభను నిర్వహించడం జరుగుతున్నది. వీటికి సంబంధించిన వాల్ పోస్టర్ ను విడుదల చేయడం జరిగినది. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రెండు పార్టీల విలీనం ఒక చారిత్రాత్మకమైన నేపథ్యంగా చరిత్రలో నిలిచిపోయే రోజు ఎందుకంటే దేశంలో నరేంద్ర మోడీ హిందూ మతోన్మాదుల ఫాసిస్ట్ పరిపాలన వలన ప్రజాస్వామ్య పరిపాలనకు, రాజ్యాంగం కల్పించిన హక్కులకు తీవ్ర విఘాతం ఏర్పడుతున్నది. దీని వలన పేదలు, కష్టజీవులు, రైతులకు, మధ్యతరగతి ప్రజలకు జీవించే హక్కును కోల్పోయే ప్రమాదం ఏర్పడినది. దీనివలన దేశంలో మోడీ నియంతృత్వ పాలన కొనసాగుతున్నది. మోడీ ఫాసిస్ట్ పరిపాలనను వ్యతిరేకించే శక్తుల మధ్య విశాల ఐక్యత అంశంగా, దేశంలో విప్లవోద్యమం పురోగమన కోసం విప్లవ సంస్థల మధ్య ఐక్యత ఈ రెండు రకాల ఐక్యత కార్యక్రమాల వలన పాసిస్ట్ పరిపాలనకు వ్యతిరేకంగా సమరశీల ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకెళ్లడానికి ప్రజలకు ధైర్యాన్నిస్తుందని తెలుపుతున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ కార్యదర్శి బి,సురేష్ , డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, జిలాన్, సత్తార్, రామాంజనేయులు, కమిటీ సభ్యులు షేక్షావలి, భాష, నారాయణ, గోపి, నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సెమిస్టర్ పరీక్షల నిర్వహణ

**-సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి - జయన్న**



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న ఆధ్వర్యంలో కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు మరియు నిరుద్యోగులకు సంస్థలో ప్రాక్టికల్స్ మరియు థియరీ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలను గుత్తి బ్రాంచి డైరెక్టర్ డి అరుణ్ కుమార్ పర్యవేక్షణలో జరిగాయి. మారుతున్న టెక్నాలజీ పరంగా ప్రతీ ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవరుచుకొని నూతన నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి నిరంతరం ప్రయత్నిస్తూ ఉండాలని అప్పుడే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. అదేవిధంగా సంస్థ డైరెక్టర్ టి.జయన్న అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అనేక మంది పేద విద్యార్థులకు తన వంతు సాయంగా సహాయం చేస్తూ ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. వేసవి కాలంలో కూడా పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు కు కంప్యూటర్ శిక్షణ ను అందిస్తూ పిల్లలకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తూ వారిని ఉత్తమ విద్యార్థులగా తీర్చి దిద్ది సమాజం లో ఉన్నతమైన ఆదర్శవంతంగా ఉండేటట్లు బాటలు వేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి గుడిలో భరతనాట్యం ప్రదర్శన



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం బూదిలి శ్రీ కాడిమాను ఆంజనేయస్వామి గుడిలో కర్ణాటక గౌరీ బిదనూర్ వాళ్ళు భరతనాట్యం ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గుమ్మయ్య పల్లి క్రాస్ వద్దగల మారెమ్మ గుడి ట్రస్ట్ తరపున ఆలయ అర్చకులు దేవరాజు స్వామి మరియు బూదిలి కాడిమాను ఆంజనేయస్వామి ఆలయ అర్చకులు శేఖర్ స్వామి వారి ఆధ్వర్యంలో జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూదిలి పంచాయతీ ఎంపీటీసీ ఈడిగ మంజునాథ గౌడ్, ఈడిగ రవి మరియు బూదిలి గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

### విశ్వక్సేన మహా గణపతి విగ్రహం

# ఉపాలయంకు రూ.4 లక్షలు విరాళం

### వీఆర్వో కృష్ణ కళ్యాణి దంపతులు

**గుంతకల్లు అర్బన్, మెజర్ న్యూస్ :** శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో తలారి కృష్ణ కళ్యాణి దంపతులు కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి విశ్వక్సేన గణపతి స్వామి వారికి పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో ఉన్న విశ్వక్సేన మహా గణపతి స్వామి సన్నిధికి 4.00.000 లక్షలు రూపాయలు విలవగల విగ్రహము రాతి ఉప ఆలయంతో సహా గుంటకల్ విఆర్ఓ తలారి కృష్ణ కళ్యాణి దంపతులు ఆలయ వ్యవస్థాపకులు ధర్మకర్త అయిన తలారి పరశురాముడు శకుంతలమ్మ దంపతులకు అందజేయడం జరిగినది. అనంతరం విఆర్ఓ కృష్ణ మాట్లాడుతూ నేను ఆలయం నిర్మాణంలోని విశ్వక్సేన గణపతి స్వామి వారి విగ్రహంతో పాటు ఉప ఆలయ ఇవ్వాలని అనుకోవడం జరిగినది అందులో భాగంగా రూ.4లక్షలు తలారి పరశు రాముడు రాముడు శకుంతలమ్మ వదినమ్మ వారు ఎంతో డబ్బు వెచ్చించి కోట్లు ఖర్చుపెట్టి ఎంత పెద్ద రాతి దేవస్థానం నిర్మించి నిర్మాణంలోనే అన్నదానం చెయ్యడం మహా అద్భుతంగా ప్రతిరోజు నిత్య కళ్యాణం పచ్చ తోరణం వలె పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఒక సంవత్సరంలో ఎంతో పేరు ఉన్న పుణ్యక్షేత్రాల్లో ఒకటై నిలుస్తున్న దేవస్థానం ఈరోజు భక్తుల రావటం హెూమాలు కళ్యాణాలు వ్రతాలు ప్రతి నిత్యం జరుగుతుండడం ఆలయం కు వచ్చిన ప్రతి భక్తులకి వారి కోరికను ఫలించినాయి తెలుపుతూ ఉండడం ఒక విశేషం. ఇలాంటి క్షేత్రంలో మాకు ఈ చిన్న అవకాశం రావడం ఉడతా భక్తితో ఈ చిన్న సేవ చేసుకోవడం మా



పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాం అన్నారు. అనంతరం తలారి పరుశురాముడు మాట్లాడుతూ చాలా సంతోషం ఈరోజు వీఆర్వో కృష్ణ కళ్యాణి దంపతులు మా తమ్ముడు మరదలు దేవస్థానముకు వచ్చి స్వామి అమ్మవారి దర్శించి 4. లక్షల రూపాయలు విశ్వక్సేన గణపతి ఆలయమునకు విరాళాలను గా ఇవ్వడం జరిగినది. వారికి ఆలయ కమిటీ తరఫున వారికి స్వామి అమ్మవార్ల కృపా కటాక్షాలు ఉంటాయని కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తూ ఆలయమునకు అన్నదానానికి విరాళాలు రూపంలో అందించిన స్వామి అమ్మవారి సేవకు ముందు వచ్చిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ ఇది అందరి దేవస్థానం అందరూ భాగస్వాములు కావాలని కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నందకిషోర్, రాకేష్, చెన్నకేశవ, స్వాములు మురళి, ఆలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# చెక్కు దొంగలించి డబ్బులు డ్రా చేసిన ఘనుడు

**-ఆర్డిటి అకౌంటెంట్ మల్లికార్జునపై చర్యలు తీసుకోండి**
**-సిఐ రాజుకు ఫిర్యాదు చేసిన వివిధ గ్రామాల ఎస్సీ సంఘ సభ్యులు**

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల పోలీస్ స్టేషన్లో తొమ్మిది గ్రామాల ఎస్సీ సంఘ సభ్యులు కూడేరు సిఐ రాజుకు శనివారం ఆర్డిటి అకౌంటెంట్ మల్లికార్జున పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తొమ్మిది గ్రామాల ఎస్సీ సంఘ సభ్యులు మాట్లాడుతూ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ అనంతపురం వారి సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామ స్వరాజ్య నిధి పేరుతో ఆర్డిటి సహకారంతో కొంత నగదును ఇద్దరి మా సంఘ సభ్యుల పేరుతో ఉరవకొండలోని యూనియన్ బ్యాంక్ లో ఫిక్స్ డిపాజిట్ చేసాము. ఆ వడ్డీతో వచ్చేటువంటి డబ్బుతో కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే వాళ్ళము అని తెలిపారు. దీనికి సంబంధించిన చెక్కుబుక్కులను ఉరవకొండ ఆర్డిటి ఆఫీసులో అకౌంటెంట్గా పని చేస్తున్న మల్లికార్జున వద్ద భద్రపరిచి ఉన్నాము. ఇటీవల కాలంలో అకౌంటెంట్ మల్లికార్జున బదిలీపై వెళ్లడంతో ఆర్డిటి ఆఫీసు నందు



ఏరియా టీమ్ లీడర్ సహాయంతో చెక్కు బుక్కులను తనిఖీ చేయగా అందులో రెండు చెక్కుబుక్కులను అకౌంట్ గా పనిచేస్తున్న మల్లికార్జున దొంగలించి అందులో రూ.15,6,943లు డ్రా చేసినట్లు విషయం బయటపడింది. మల్లికార్జున పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కూడేరు సిఐ కు ఫిర్యాదు చేసినట్లు తొమ్మిది గ్రామాల ఎస్సీ సంఘాల సభ్యులు తెలిపారు.

## వక్ఫ్ సవరణ బిల్లు ఆమోదంతో ముస్లింలకు తీవ్ర నష్టం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** సెక్యూలర్ పవిత్ర భారత రాజ్యాంగ ఆర్థిక 26 కు వ్యతిరేకంగా ఉన్న వక్ఫ్ సవరణ బిల్లు ఎటువంటి సవరణలు లేకుండా పార్లమెంటు లో ఆమోదం పొందితే, బిల్లు వల్ల గతంలో 1992 లో బాబ్రీ మసీదు కూల్చివేత వల్ల ముస్లిం వర్గాలకు జరిగిన నష్టం కన్నా కొన్ని వందల రెట్టు ఎక్కువ నష్టం జరిగే ప్రమాదం ఉందని, ముస్లిం వర్గాలు భయాందోళనకు గురవుతున్నారని వైఎస్ఆర్సిపి గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు బాకే హబీబుల్లా శనివారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. వక్ఫ్ బిల్లుతో భవిష్యత్తు లో ముస్లిం సంస్థలైన మసీదులు, మదరసాలు, పవిత్ర దర్గా లు, ముస్లిం స్మశానవాటికల కు సంబంధించి ఆస్తుల పై ప్రభుత్వ జోక్యం పెరిగి వారు తీసుకొనే ఏకపక్ష నిర్ణయాల వల్ల ముస్లిం సంస్థలకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని ముస్లింలు భావిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.భారత దేశంలో ఉన్న ముస్లిం వక్ఫ్ ఆస్తులను రక్షణ పేరుతో తెచ్చిన ఈ వక్ఫ్ సవరణ బిల్లులో ఉన్న లోపాలు సరిచేయడానికి పార్లమెంటు నియమించిన జేపీసీ కమిటీ లో ఉన్న ప్రతిపక్ష పార్టీల కు చెందిన సభ్యులు ముక్తకంఠంతో ప్రస్తుత వక్ఫ్ బిల్లు ముసాయిదా లో ఉన్న కొన్ని అభ్యంతకర అంశాలను మార్చాలని వారు ఈ బిల్లుకు వ్యతిరేకించి చేసిన ప్రతిపాదనలను జేపీసీ అధ్యక్షులు పరిగణనలోకి తీసుకోకుండా ఈ బిల్లును పార్లమెంటుకు సమర్పించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈబిల్లు ఆమోదం కోసం పార్లమెంటు లో చర్చకు తీసుకొని రావడం జరిగిందన్నారు.గత ఎన్నికల్లో ముస్లిం మైనారిటీలకు సంభందించిన వక్ఫ్ బోర్డు ఆస్తులను కాపాడుతామని, తమ పార్టీ సెక్యూలర్ పార్టీలని ముస్లిం లకు అండగా ఉంటామని హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత మాట మార్చిన పార్టీలను ప్రజలు గమనిస్తున్నారు. దేశ వ్యాప్తంగా ముక్తకంఠంతో ముస్లింలు ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నా జేపీసీ నివేదికను తెలుగుదేశం ఆమోదం తెలపడం శోచనీయమన్నారు. ముస్లిం లకు నష్టం కలిగిస్తున్న ఈ బిల్లును టీడీపీ సభ్యులు పార్లమెంటులో అడ్డుకోవాలని ముస్లింలు డిమాండు చేస్తున్నారని ఆయన తెలిపారు.

## కె.కుంట్లపల్లిలో స్వచ్ఛత ఈ సేవ



**కదిరి రూరల్, మేజర్ న్యూస్ :** కదిరి రూరల్ మండలంలోని కదిరి కుంట్లపల్లి గ్రామ పంచాయతీ నందు శనివారం స్వచ్ఛంద, స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా సచివాలయ సిబ్బంది, విద్యార్థులు, గ్రామ ప్రజలు, సర్పంచ్ ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా తడి చెత్త పొడి చెత్తను ఏవిధంగా వేరు చేయాలని, డోర్ టు డోర్ వెళ్లి గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఎంపీపీ స్కూల్ నందు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పరిశుభ్రత యొక్క ఆవశ్యకతను తెలియజేసి తడి చెత్త పొడి చెత్తను వేరు చేయుట చూపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పోలప్ప, సర్పంచ్ పి. రజనీష్ కుమార్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, యానిమే టర్సు, ఫీల్డ్ అసిస్టెంట్ , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దేవాలయం వద్ద వసతులు లేక ఇక్కట్లు

**-కూడేరు ఎంపిటిసి తోపుదుర్తి వెంకటలక్ష్మి**



**కూడేరు, మేజర్ న్యూస్ :** పవిత్ర పుణ్య క్షేత్రం శ్రీ సంగమేశ్వరస్వామి దేవస్థానం వద్ద మహిళా భక్తులకు కనీస వసతులు లేక రోజు రోజుకూ అవమానాలు పడుతున్నారని కూడేరు ఎంపిటిసి తోపుదుర్తి వెంకటలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు స్నానం చేసే సమయంలో పురుషులు, శివస్వాముల మధ్యలో తలదించుకుని అవమానంతో స్నానం చేస్తున్నట్లు వాపోయారు. శనివారం శ్రీ సంగమేశ్వరస్వామి దేవస్థానంను మహిళా ఎంపిటిసి సందర్శించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ జోడు లింగాల ఆలయం దిన అభివృద్ధి జరుగుతున్నప్పటికీ మహిళల విషయంలో వసతులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. మరుగుదొడ్లు, స్నానం గదులుతో పాటు బట్టలు మార్చుకునే గదులు, రాత్రి సమయంలో దేవస్థానం వద్ద బస చేసేందుకూ వసతి గదులు లేకపోగా మహిళలకు రక్షణ కరువౌవుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దేవాదాయశాఖ అధికారులకు భక్తులు సమర్పించే కానుకలు హుండీల ద్వారా వచ్చే ఆదాయం కావాలి గాని మహిళా భక్తుల సమస్యలు పరిష్కరించాల్సిన సమయం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా దేవస్తానం ఈఓ స్పందించి మహిళా భక్తులకు కనీస మౌళిక వసతులు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తారని, ప్రభుత్వం వెంటనే స్పందించి అవసరమైన నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఈడిగ అనసూయమ్మ, ఆలయ పూజారి శివ పాల్గొన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని కళాశాల ప్రిన్సిపల్, స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమ కళాశాల కన్వీనర్ డాక్టర్ ఎం. ప్రగతి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎన్ఎస్పిఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలను భాగస్వామ్యం చేసి విజయవంతం చేయాల్సిన బాధ్యత యువతదేనన్నారు. విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించిన అనంతరం కళాశాల ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల వయసు ప్రిన్సిపల్ జి వెంకటేశులు, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, వాటర్ సెక్రటరీ ఉపేంద్ర, పట్టణ మున్సిపాలిటీ సిబ్బంది, స్వచ్ఛ ఆంధ్ర కమిటీ సభ్యులు సరస్వతి, నోడల్ ఆఫీసర్ రంగనాయకులు, కళాశాల సిబ్బంది ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## 18న రామగిరి, చెన్నై కొత్తపల్లిలో విద్యుత్ అంతరాయం



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మరియు చెన్నై కొత్త పల్లె మండలంలో 18న విద్యుత్తు అంతరాయం ఉంటుందని లెవెన్ నాట్ ఫోర్ డివిజన్ అధ్యక్షుడు ముప్పాల పరమేశ్వర్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ట్రాన్స్ కో డి ఈ. లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు 220 కేవీ రామగిరి విద్యుత్ కేంద్రం నందు, నిర్మాణం పనుల వలన ఈ నెల 18 వ తేదీన , ఉదయం 9-30 గంటల నుండి మధ్యాహ్నం 2-30 గంటల వరకు రామగిరి 220 కే వి సబ్స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును.కావున రామగిరి మరియు చెన్నేకొత్తపల్లి మండల వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరుచున్నాము అని లెవెన్ నాట్ ఫోర్ డివిజన్ అధ్యక్షుడు ముప్పాళ్ళ పరమేష్ పేర్కొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలను జయప్రదం చేయండి

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కార్యాలయంలో ప్రభుత్వ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీకి మహాశివరాత్రి ఆహ్వాన పత్రికలను లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ సి రమానందన్ అందజేశారు. ఈ నెలలో జరిగే లేపాక్షి పురవీధుల గుండా ఊరేగే శివపార్వతుల బ్రహ్మరథోత్సవం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని చైర్మన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, పేట వెంకటరమణ స్వామి ఆలయ ఈవో, తదితరులు వున్నారు.






## ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అక్కులప్పకు డాక్టరేట్ ప్రదానం

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :30 ఏళ్లుగా ప్రజా సమస్యల పోరాటాలు, సేవా కార్యక్రమాలు ద్వారా ప్రజలకు అందించిన సేవలకు గాను ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు హెచ్.అక్కులప్పకు హైదరాబాద్‌లోని హెచ్ఎస్సీ యూనివర్శిటి గౌరవ డాక్టరేట్ శనివారం ప్రధానం చేసింది. ఈ సందర్భంగా అక్కులప్ప మాట్లాడుతూ సామాన్య వ్యక్తి నుంచి సంఘం నాయకుడిగా గ్రామీణ, మండల, జిల్లా స్థాయిలో 30 ఏళ్లుగా తన వంతుంగా చేసిన సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్‌ను హెచ్ఎస్సీ యూనివర్శిటి ప్రధానం చేయడం హర్షనీయమని, ఈ డాక్టరేట్‌తో తనపై బాధ్యత పెరిగిందని, భవిష్యత్తులో ప్రజల కోసం మరింత మెరుగ్గా పనిచేస్తానని తెలిపారు.

## హాస్టల్ విద్యార్థుల యూనిఫామ్‌ను మూలనపడేసిన వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి

### – ఇన్చార్జి డిడి రాధికకు వినతి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: సాంఘిక సంక్షేమ హాస్టల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులు అంటే అంత చులకన భావనా.. విద్యార్థులను సొంత పిల్లల్లాగా చూసుకోవలసిన వార్డెన్ నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా దాదాపు 500 జతల యూనిఫామ్ లు ఉపయోగానికి నోచుకోకుండా పోయాయని అఖిలభారత విద్యార్థి బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి, ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పృధ్వి, ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగేష్ లు ఇన్చార్జి డిడి రాధికకు సంబంధిత ఉరవకొండ ఏ ఎస్ డబ్ల్యూ ఓ, వార్డెన్ పై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో మూడేళ్ల క్రితం హాస్టల్కు వచ్చిన 500 జతల యూనిఫామ్ లను విద్యార్థులకు ఇవ్వకుండా వార్డెన్ ఎందుకు ఓ గదిలో మూలన పడేశారని ప్రశ్నించారు. వృథా అయిన యూనిఫాంలో విలువ రెండు లక్షలు వార్డెన్ నుంచి రికవరీ చేయాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు సస్పెండ్ చేయాలని పాపిరెడ్డిపల్లి పృథ్వి, నగేష్ డిమాండ్ చేశారు. శాఖా పరమైన చర్యలు తీసుకొని పక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## బండమీదపల్లి గ్రామంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం సీ.బండమీదపల్లి గ్రామంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఎర్పాట్లు చేపడుతున్నారు.బోరు వేయడానికి అధికారులు బోరు ఫాయింట్ చూడటం జరిగింది. గ్రామంలో తాగునీటి సమస్యను రెండు మూడు రోజుల్లోనే బోరు వేయించి శాశ్వత పరిష్కారం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.తాగునీటి సమస్య పరిష్కరించే దిశగా అధికారులను ఆదేశించడంతో ఎమ్మెల్యే కి బండమీదపల్లి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చెన్నయ్య, చెంద్రాయుడు, ప్రతాప్ , పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



# అదానితో భూ కేటాయింపులు, సోలార్ విద్యుత్ అగ్రిమెంట్లు రద్దు చేసుకోవాలి

### – ఎమ్మెల్యేల పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించాలి – సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె . రామకృష్ణ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గౌతమ్ అదానితో చేసుకున్న భూ కేటాయింపుల ఒప్పందం, సోలార్ విద్యుత్ సరఫరా అగ్రిమెంట్లు రద్దు చేసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె. రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం అనంతపురం సిపిఐ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్రంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో నాటి సీఎం జగన్ను బురిడీ కొట్టించి రూ.1750 కోట్ల లంచమిచ్చి 2వేల ఎకరాల భూములను అప్పనంగా కొట్టేసిన గౌతమ్ ఆదానిని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు , నేటి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సదరు గౌతమ్ అదానిపై కేసు పెట్టి విచారణ చేయాలని డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. 25 ఏళ్లపాటు రూ.1.10 లక్షల కోట్ల విద్యుత్ ఛార్జీలు వినియోగదారులపై అదనపు భారాన్ని మోపడానికి చేసుకున్న అగ్రిమెంట్ రద్దు చేసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్ కి సరఫరా చేసే విద్యుత్ కోసం రాజస్థాన్లో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తే అక్కడివారికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తారే కానీ, ఆంధ్రప్రదేశ్లో నిరుద్యోగ ఉపాధి సంగతి ఏమిటని ప్రశ్నించారు. ఆదానితో జరిగిన అగ్రిమెంట్లు, కేటాయింపులు రద్దు చేస్తే ఇక్కడ ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు పనితీరుపై చంద్రబాబు దృష్టి సారించాలని తాను ఒక్కడే కష్టపడితే రాష్ట్రం, ఇక్కడి ప్రజలు బాగుపడరని క్షేత్రస్థాయిలో జరుగుతున్న తతంగాన్ని




సరి చేసుకోవాలని సూచించారు. ప్రజలకు నష్టము కలిగించే విధంగా ప్రవేశ పెట్టిన బడ్జెట్ కు వ్యతిరేకంగా ఈ నెల 14 నుండి 20 వరకు ఐదు వామపక్ష పార్టీలు నిరసన వ్యక్తం చేసే కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో సిపిఐ అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాల కార్యదర్శులు సి. జాఫర్, ఎం. వేమయ్య యాదవ్, అనంతపురం జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున, అనంతపురం సిపిఐ నగర కార్యదర్శి ఎన్. శ్రీరాములు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి. లింగమయ్య, సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు పెద్దవడుగూరు సూర్యనారాయణ రెడ్డి, ఎఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్ కుమార్, ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయిస్వామి పాల్గొన్నారు.

# వకృత్వ, వ్యాసరచన పోటీల్లో దుర్గం విద్యార్థుల ప్రతిభ

రాయదుర్గం, మేజర్ న్యూస్: రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిర్వహించిన వకృత్వ, వాసరచన పోటీల్లో రాయదుర్గం జూనియర్ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.విజయలక్ష్మి తెలిపారు. జిల్లా స్థాయి వకృత్వ పోటీల్లో కళాశాల కు చెందిన ఇంటర్ మీడియట్ ప్రథమ సంవత్సరం సీఈసీ చదువుతున్న హారిక కు రెండవ బహుమతి, ఎంఎల్ టీ చదువుతున్న అరుణ్ కుమార్ కు తృతీయ బహుమతి వచ్చినట్లు ఆమె తెలిపారు. ఇందుకు సంబంధించిన మెమెంటోలు, బహుమతులను శనివారం జిల్లా కేంద్రంలో జిల్లా ఎస్పీ, జిల్లా వృత్తివిద్యాధికారి చేతుల మీదుగా అందుకున్నట్లు తెలిపారు. బహుమతులు అందుకున్న విద్యార్థులను ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు చంద్రమోహన్ అభినందించారు. విద్యార్థులు పలు అంశాలపై అవగాహన పెంపొందించుకుని రాష్ట్ర



స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొని మరిన్ని బహుమతులు సాధించాలని వారు ఆశీర్వాదించారు.

## విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ



తనకల్లు, మేజర్ న్యూస్:మనిషి అవయవాల్లో అతి ముఖ్యమైన కంటి చూపు. అలాంటి దృష్టిలోపం వారిని ఆదుకోవాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల ప్రకారం శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చదువుతున్న 223 మంది విద్యార్థినీలకు కంటి పరీక్షలు నిర్వహించి అందులో దృష్టిలోపం గల 18 మంది విద్యార్థినులకు మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, హాస్పిటల్ డైరెక్టర్ నాగభూషణం చేతుల మీదుగా ఉచితంగా అద్దాలు పంపిణీ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా డి పిఎం డాక్టర్ అనురాధ విచ్చేసి మాట్లాడుతూ దృష్టిలోపం రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వారు తినవలసిన కాయగూరలు, పండ్లు, పౌష్టికహారం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా దిష్టి లోపం కలిగిన ప్రతి విద్యార్థిని కంటి అద్దాలు క్రమం తప్పకుండా వాడాలన్నారు. అనంతరం పిల్లలతో పాటు అధికారులు ఉపాధ్యాయులు స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించి పరిసరాలు పరిశుభ్ర తను పాటిస్తూ ఇతరులకు తెలియ జేసి పరిసరాలను పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి ఆసుపత్రి అభివృద్ధి డైరెక్టర్ సోంపాలెం నాగభూ షణం, మైనార్టీ నాయకులు దస్తగిరి, కొక్కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ధర్మరాజు, డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి సూపర్వైజర్ సూర్యనారాయణ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ ముసల్ రెడ్డి, ధనలక్ష్మి ఏఎన్ఎం హసీనా, ఆశా కార్యకర్తలు రామకృష్ణమ్మ,రమాదేవి, ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశాలలు ఏర్పాటు చేయాలని ఆరోగ్యశాఖ మంత్రికి వినతిపత్రం



శింగనమల,మేజర్ న్యూస్ : వైద్య, ఆరోగ్య కేంద్రాలపై రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు భారతీయ బిజేపి శింగనమల అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో శింగనమల, గార్లదిన్నె,నార్పల, బుక్కరాయసముద్రం, యల్లనూరు, పుట్లూరు ఆరు మండలాల్లో మండలానికి ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎర్పాటు చేయాలని కోరారు.ప్రతి మండలంలో రెండు ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు.పెరుగుతున్న జనాభా దృష్ట్యా రెండు పీహెచ్ సీ సెంటర్లు ఒక ఆపరేషన్ థియేటర్ అందుబాటులో ఉంచాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు మానవాతి వెంకటయ్య, పుట్లూరు మండల అధ్యక్షుడు గురిజారి సుబ్బరాయుడు, బుక్కరాయసముద్రం మండల అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ నాయుడు, , బ్రహ్మయ్య ఆచారి తదితరులు పాల్గొన్నారు.



## పీవీకేకే ఐటీలో రెండు రోజుల వర్క్‌షాప్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురంలోని పీవీకేకే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం, సి ఎస్ జి విభాగాలు సంయుక్తంగా ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్, ఎంబెడెడ్ సిస్టమ్స్ పై రెండు రోజుల వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశ్రమ నిపుణులు పాల్గొని, ఆధునిక సాంకేతికతలపై అవగాహన పెంచుకున్నారు. ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్ లో ఫ్రంట్-ఎండ్, బ్యాక్-ఎండ్ డెవలప్‌మెంట్, డేటాబేస్ మేనేజ్‌మెంట్, ఏపీఐ డిజైన్ వంటి అంశాలపై నిపుణుల ఉపన్యాసాలు జరిగాయి. అలాగే ఎంబెడెడ్ సిస్టమ్స్ లో మైక్రోకంట్రోలర్లు, సెన్సార్లు, ఆక్చుయేటర్లు, ఐ ఓ టి, రియల్-టైమ్ సిస్టమ్స్, ఫర్మ్‌వేర్ ఇంజినీరింగ్ వంటి అంశాలపై ప్రాక్టికల్ ట్రైనింగ్ అందించారు. ఈ కార్యక్రమాన్ని సిఎస్ఈ విభాగాధిపతి డా. ధిలీప్ వెంకట కుమార్, ఎం. ధరణి కుమార్, డా. వీణా లు సమర్థంగా నిర్వహించారు. వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు అభివృద్ధి చేసుకునే అవకాశాన్ని కల్పించిందని నిర్వాహకులు తెలిపారు. కళాశాల చైర్మన్ డా.పల్లె కిషోర్, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా. బండి రమేష్ బాబు, ఏఓ డా.మనోహర్ రెడ్డి తదితరులు విద్యార్థులను అభినందించారు.

## కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి ద్రోహం

**- కూటమి ప్రభుత్వం వీడదు మౌనం - నిరసనలో సీపీఎం నాయకుల ధ్వజం**




రాయదుర్గం, మేజర్ న్యూస్ : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని పూర్తి గా విస్మరించి, రాష్ట్రానికి ద్రోహం చేసినా, బీజేపీ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న కూటమి ప్రభుత్వం మౌనం వీడకుండా గంగిరెద్దులా తల ఊపుతున్నారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున ధ్వజమెత్తారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శనివారం వినాయక సర్కిల్ నుండి పాత మున్సిపల్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో రాష్ట్రానికి మొండిచేయి చూపిందని, ఇలాంటి ప్రజావ్యతిరేక ప్రతిపాదనలను ప్రజలందరూ తిరస్కరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కేంద్ర బడ్జెట్ పెద్దల బడ్జెట్ మాత్రమే అని, పేద ప్రజలకు ఎటువంటి ప్రయోజనం లేదని ఆరోపించారు. ఆహార సబ్సిడీలు, వ్యవసాయరంగం, విద్య, ఆరోగ్యం, గ్రామీణాభివృద్ధి, సామాజిక సంక్షేమంపై పెట్టిన ఖర్చు కూడా గతేడాది కంటే ఈసారి బాగా తగ్గిపోయిందని, ఉపాధి హామీ పథకానికి ఆదనంగా నిధులు కెటాయించకుండా ఈ పథకాన్ని సర్వనాశనం చేసిందని విమర్శించారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు రంగానికి బదలాయించడాన్ని తక్షణమే ఆపాలని, భీమా రంగంలో వందశాతం పెంచిన ఎఫ్ డీఐ లను వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రం పెద్దఎత్తున రాష్ట్రానికి మోసం చేస్తున్నా, కూటమి ప్రభుత్వం ప్రశ్నించకుండా మౌనం దాల్చడం ఎంతవరకు సమంజనమని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు నాగరాజు, ప్రాంతీయ కమిటీ సభ్యులు మధు, తిమ్మరాజు, కృష్ణా నాయక్, ఆంజనేయులు, తిప్పేస్వామి, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి వంశీకృష్ణ మరియు పార్టీ నాయకులు, ఎస్ఎఫ్ఐ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహించినట్లు ఎంఈఓ నరసింహ రాజు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీడీఓ భాస్కర్ సాయల్ ఆదేశాల మేరకు జెడ్పీహెచ్ పాఠశాల ఆవరణంను శుభ్రం చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఎంఆర్సీ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, జెడ్పీహెచ్ఎస్ సిబ్బంది, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మధ్యతరగతి ప్రజల ఆర్థిక అభివృద్ధికి కేంద్ర బడ్జెట్ దోహదం

**- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : దేశంలోని మధ్యతరగతి ప్రజల ఆర్థిక అభివృద్ధికి దోహదపడేలా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిం దని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ మధ్య తరగతి ప్రజలకు వరమని,ఈసారి బడ్జెట్ అన్ని వర్గాల అభివృద్ధికి దోహదపడే సమతుల్యంగా ఉందని,రాష్ట్రాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూనే మౌలికసదుపాయం,వ్యవసాయం,వైద్య ,విద్య, టెక్నాలజీ రంగాల్లో నూతన మార్పులు తెచ్చేలా కేంద్రం ప్రణాళికను రచించిందనీ పేర్కొన్నారు. సబ్ కా వికాస్ తో వికసిత్ భారత సాధించేందుకు సమతులిత అభివృద్ధిని పురోగమింప చేయడం బడ్జెట్ లక్ష్యం అని,గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరానికి రూ. 2,50,000 లక్షల రూపాయిలు కంటే మించిన ఆదాయంపై పన్ను వసూలు చేసేది, కానీ మోదీ ప్రభుత్వం ఆ మొత్తాన్ని ఐదురెట్లు పెంచి 12 లక్షలు చేసి మధ్యతరగతి కుటుంబాలకు ఊరట కలిగించిందనీ తెలిపారు. కాంగ్రెస్ హయాంలో 12 లక్షల సంపాదిస్తే ప్రభుత్వానికి రెండు లక్షల పన్ను తీసుకునేది కానీ ఇప్పుడు ఆ మొత్తం ప్రజల వద్దనే ఉంటుందనీ, ఇది మధ్య తరగతి కుటుంబాలకు వరమన్నారు. ప్రస్తుతం వసూలు చేస్తున్న సోషల్ వెల్ఫేర్ సెస్ ను 82 అంశాల పైన ఎత్తి వేస్తున్నారని, బొమ్మలు తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు జాతీయ ప్రణాళిక రూపొందించారన్నారు. ప్రత్యేకంగా ఏటి కొప్పాక చెక్క బొమ్మలకు ప్రాధాన్యత కల్పించారనీ తెలిపారు. సీనియర్ సిటిజన్లకు టీడీఎస్,టీసీఎఫ్ పరిమితిని రూ 50 వేల నుంచి లక్ష రూపాయలకు పెంచారు. మహిళలకు ఆర్థిక స్వలంబం కోసం డ్వాక్రా మహిళలకు గ్రామీణ క్రెడిట్ కార్డులు అందించనున్నారు. భీమా రంగానికి 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి ఇస్తున్నారు.,వైద్య విద్యలో రూ. 10,000 అదనపు మెడికల్ సీట్లు పెంచారు. రైతుల కోసం కిసాన్ క్రెడిట్ కార్డులు రూ. 3 లక్షల నుండి 5 లక్షలకు పెంపు ఇలా అనేక రంగాల్లో కేంద్ర ప్రభుత్వం పేదల్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర బడ్జెట్ నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారనీ తెలిపారు. అనంతరం స్థానిక మాసినేని గ్రాండ్ కేంద్ర బడ్జెట్ పై మేధావుల తో చర్చా కార్యక్రమంలో వారు పాల్గొని బడ్జెట్ పైన దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు, జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్రెసిడెంట్ శేష ఆంజనేయులు , ఐఎంఎ సెక్రటరీ నిరంజన్ రెడ్డి, చార్టెడ్ అకౌంటెంట్ హరిచంద్ర రాము , సీనియర్ నాయకులు చిరంజీవి రెడ్డి , కిరణ్ గౌడ్, దేవి రెడ్డి లక్ష్మీదేవి, రత్నమయ్య, లలిత్ కుమార్,అశోక్ రెడ్డి, నగరంలో ఉన్న డాక్టర్లు, న్యాయవాదులు చార్టెడ్ అకౌంటెంట్లు, వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు.




# కేంద్ర యుజిసి డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌ను వెంటనే వెనక్కి తీసుకోవాలి

**- వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** కేంద్రం ఇచ్చిన యూజీసీ డ్రాఫ్ట్ 2025 నోటిఫికేషన్ ను వెంటనే వెనక్కి తీసుకోవాలని, వైస్ ఛాన్సలర్ల నియామక నిబంధనలను పూర్తిగా మార్చాలని వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ కేంద్రం వేలువరించిన యు జి సి నోటిఫికేషన్ లో ఉన్నత విద్యావ్యవస్థలో ఊహించడానికి కూడా సాధ్యం కాని మార్పులను ఎన్డీఏ ప్రభుత్వం తలపెట్టిందన్నారు. వాటిలో అత్యంత కీలకమైనవి వైస్ ఛాన్సలర్ల నియామక నిబంధనలను పూర్తిగా మార్చి ప్రతిపాదించడం వీసీ నియామకాలకు సంబంధించి ఇప్పటివరకు ఉన్న పాత్రను పూర్తిగా తొలగించడం అన్ని అధికారాలు గవర్నర్ల కప్పగించాలని పేర్కొనడంతో పాటు వైస్ ఛాన్సలర్ ఎంపికను సంబంధించి విద్యాపరమైన అర్హతలను సడలించడం దేనికి సంకేతం అని నోటిఫికేషన్ ప్రకారం ప్రైవేట్ రంగానికి చెందిన వారితో పాటు ఎటువంటి అకాడమిక్ అనుభవం లేని వారిని కూడా వైస్ ఛాన్సలర్లుగా నియమించే అవకాశం ఉందన్నారు. ఎటువంటి సెర్చ్ కమిటీలు,అధ్యయనాలు పరిశీలనలు ఉండవు అంతా గవర్నర్




ఆధ్వర్యంలోనే కీలకమైన టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బందికి సంబంధించిన నియామకాల్లో ఇటువంటి మార్పులని కేంద్రం ప్రతిపాదించింది, గవర్నర్ అప్పగించే అధికారం కేంద్రం ప్రభుత్వం చేతుల్లోనే ఉంటాయన్నది ప్రత్యేకంగా చెప్పనవసరం లేదన్నారు. కార్పొరేట్ శక్తుల చేతుల్లో యూనివర్సిటీలను నింపితే విద్యా వ్యవస్థ కుంటుపడే అవకాశం ఎక్కువగా ఉందని, కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి విద్య మీద విషం కక్కుతూ ఇలాంటి నోటిఫికేషన్ లకి మద్దతు ఇవ్వడం దేనికి నిదర్శనమని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ విద్యార్థి విభాగం నగర అధ్యక్షులు కైలాష్ నాయకులు, వెంకట్, బోయ నితిన్,రాహుల్ రెడ్డి, బోయ శ్రీనివాస్,శివ,శారిక్,సూర్య రెడ్డి,సురేష్,సాయి పాల్గొన్నారు.

## ఇంకుడు గుంత నిర్మాణ పనులకు భూమిపూజ



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని కల్యం గ్రామంలో ఇంకుడు గుంత నిర్మాణ పనులను తెదేపా సీనియర్ నాయకుడు కల్యం తిప్పే స్వామి తో కలిసి డి ఎల్ డి వో నాగేశ్వరరావు, మండల అభివృద్ధి అధికారి దాసా నాయక్, ఈ ఓ ఆర్ డి యోగానంద ఆధ్వర్యంలో నిర్మాణ పనులను భూమి పూజ చేసి ప్రారంభించారు. గ్రామంలో నూతనంగా ఇంకుడు గుంత ప్రారంభోత్సవం నిర్వహించారు. అనంతరం అధికారులకు పూలమాలలతో శాలువాతో నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో, ఓబన్న, సాంకేతిక సహాయకుడు నరసన్న, క్షేత్ర స్థాయి సహాయకుడు నాగరాజు, తెదేపా నాయకులు మాజీ సర్పంచ్ పరమేశ్వర, బంక్ పరమేశ్వర, మహేష్, మంజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో ఉండే సంపద కేంద్రాన్ని డియల్ డి ఓ పరిశీలించి , గ్రామస్థాయి అధికారులు పై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తులను కాపాడుకోవడం ప్రతి ఒక్క గ్రామస్థాయి అధికారి పై ఉంటుందని ఆయన గుర్తు చేసినట్లు తెలిపారు.

## మాజీ మంత్రితో మేయర్ మహమ్మద్ వసీం భేటీ



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : మాజీ మంత్రి సాకే శైలజానాథ్ ను నగర మేయర్ మహమ్మద్ వసీం భేటీ అయ్యారు. ఇటీవల వైసీపీలో చేరిన మాజీ మంత్రి సాకే శైలజానాథ్ ను నగర మేయర్ మహమ్మద్ వసీం శనివారం వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. సీనియర్ నేతగా,జిల్లాలో అన్ని ప్రాంతాల్లో గుర్తింపు పొందిన మాజీ మంత్రి సాకే శైలజానాథ్ వైసీపీలో చేరడం పార్టీ మరింత బలోపేతంకు దోహదపడు తుందని మేయర్ వసీం ఆశాభావం వ్యక్తం చేశారు. అనుభవజ్ఞుడు, సీనియర్ నేత అయిన ఆయన సలహాలు సూచనలతో మరింత ముందుకు వెళ్లడానికి అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్,కార్పొరేటర్లు రహంతుల్లా,కమల్ భూషణ్,జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట మధు,నాయకులు కుళ్లాయి స్వామి,కాకర్ల శీనా, పాల్గొన్నారు.




## స్వచ్ఛత అన్నది మన ఇల్లు వీధి నుంచే ప్రారంభం కావాలి

**– కోడిగేనహళ్ళి పంచాయితీని అత్యంత పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం**

పరిగి మేజర్ న్యూస్: పరిగి మండలం కొడిగేనహళ్ళి పంచాయితీ లోని బిందూనగర్ లో3వ శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని పంచాయతీ కార్యదర్శి అరుణ నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు పారిశుధ్య కార్మికులు విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం పంచాయితీ కార్యదర్శి అరుణ మాట్లాడుతూ చిన్న ఊరు మరుమూల పల్లె అయినా పట్టణం అయినా సరే మన ఇల్లు పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటేనే ఇది సాధ్యమవుతుందన్నారు. ఎక్కడబడితే అక్కడ చెత్త వేయడం ఉమ్మడం నీరు రోడ్డుపై వచ్చేలా చేయడం వంటివే ఆపరిశుభ్రతకు ప్రధానమైన కారణాలన్నారు. ఇలాంటి వాటిని నియంత్రిస్తూ.. వారంలో ఒక రోజు కచ్చితంగా పరిసరాల శు భ్రత వైపు చూడాలన్నారు. స్వచ్ఛ ఆంధ్రా-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. గ్రామస్తులు మాట్లాడుతూ పంచాయితీలో ఏ చిన్న సమస్య ఎదురైన వెంటనే అక్కడకు చేరుకొని సమస్యను పరిష్కరించి ప్రజలకు అందుబాటులో ఉంటున్న పంచాయతీ కార్యదర్శి అరుణ కు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాకమ్మ ఎంపీటీసీ మారుతి రెడ్డి సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన దేగల కృష్ణమూర్తి



శింగనమల,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ ని అనంతపురం జిల్లా అధికార ప్రతినిధి, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి, అనంతపురం టిఎన్టీటీయూసీ జిల్లా అధికార ప్రతినిధి నిట్టూరు శివాజీ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. అనంతపురం జిల్లాలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం జరుగున్న అభివృద్ధిపై వారు చర్చించినట్లు తెలియజేశారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజా ఆరోగ్యం

**– సర్పంచ్ వై ఎన్ భాగ్యమ్మ వెల్లడి**

హిందూపురం మేజర్ న్యూస్:- గ్రామీణ ప్రాంతాలలో వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే రోగాలు దరిచేరవని తద్వారా ప్రజల ఆరోగ్యంగా ఉండడానికి అవకాశం ఉందని కిరికెర గ్రామపంచాయతీ సర్పంచ్ వైఎన్ భాగ్యమ్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతి నెల మూడో శనివారం జరిగే స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా శనివారం కిరికెర గ్రామపంచాయతీ కేంద్రంలో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ వైఎన్ భాగ్యమ్మ ,పంచాయతి సెక్రటరీ ఇబ్రహీం, సచివాలయ సిబ్బంది,వార్డ్ మెంబర్లు,పాఠశాల ఉపాధ్యాయులు. ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి వర్కర్లు, విద్యార్థులు, పారిశుధ్ధ్య కార్మికులు తదితరులు పాల్గొని పరిసరాల పరిశుభ్రత పాటిస్తాం,ప్రజారోగ్యాన్ని కాపాడదాం అనే నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు, స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ భారత్ కార్యక్రమంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత తో పాటు తడి చెత్త పొడి చెత్త ను వేరువేరుగా నిల్వ చేసి వాటిని సేంద్రియ ఎరువుగా తయారు చేయడానికి అవకాశం ఉందన్నారు. ప్రతి గ్రామంలో డ్రైనేజీలు,వీధులు శుభ్రపరచడం పనులు నిర్వహిస్తుండడం తో వీధులన్నీ పరిశుభ్ర వాతావరణంలో ఉండడానికి అవకాశం ఉందన్నారు.



# పరిశుభ్రత విషయంలో ఇక నుంచి కఠినంగా ఉంటాం

- స్వర్ణ ఆంధ్రా-స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి - 1వ వార్డు ఎర్రనేల కొట్టాల, మహాత్మా గాంధీ కాలనీలో కార్యక్రమం
- ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరించిన ఎమ్మెల్యే దగ్గుపాటి - ప్రజలు బాధ్యత తీసుకుంటేనే స్వచ్ఛ అనంత నగరం సాధ్యం





అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : స్వచ్ఛ అనంతను చూడాలంటే ప్రజలు కచ్చితంగా సహకరించాల్సి ఉంటుందని పరిశుభ్రత విషయంలో ఇకనుంచి కాస్త కఠినంగానే వ్యవహరిస్తామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. స్వర్ణ ఆంధ్రా-స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా ఆయన ఇవాళ 1వ వార్డులో పర్యటించారు. ఎర్రనేల కొట్టాల, మహాత్మా గాంధీ కాలనీలో పరిశుభ్రత చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, ఇతర అధికారులు, కూటమి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా మహాత్మాగాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాలనీలో పరిశు భ్రత చర్యలు చేపట్టడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే స్వయంగా ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరించారు. తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలని సూచనలు చేశారు. మహాత్మా గాంధీ కాలనీలోని ఆయుష్మాన్ సెంటర్ వద్ద మొక్కలు కూడా నాటి నీరు పోశారు. తాము మొక్కలు నాటి వెళ్లిన తర్వాత వాటిని సంరక్షించే బాధ్యతను స్థానికులే తీసుకోవాలన్నారు. ఆ తర్వాత స్వచ్ఛ అనంత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేస్తామంటూ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిశుభ్రతలో అనంతను అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఇంటింటా చెత్త సేకరణ క్రమం తప్పకుండా చేస్తున్నారని మున్సిపల్ అధికారులు దీనిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తుండాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా అందించాలన్నారు. చెత్త ఎక్కడపడితే అక్కడ వేస్తే కొంత కఠినంగా వ్యవహరిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, లాలు, బాబా ఫక్రుద్దీన్, బాలాంజనేయులు, 1వ డివిజన్ టిడిపి నాయకులు జోగి రాజేంద్ర, చంద్రమౌళి, ఖాదర్, శ్రీనివాసులు, వైకుంఠం రమణ, రాము, రంగా, అల్లిపీరా, ముత్తువలి, సద్దానప్ప, జీలన్, బాబు, గౌస్, ధనుంజయ, సాయి,ముస్తఫా, నాగరాజు, వడ్డే వెంకటేష్ , సర్దార్, టైలర్ మాబు రసూల్, వాల్మీకి గణేష్, మాజీ కార్పొరేటర్ రాజారావు, పద్మశాలి ఫెడరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్, రాయలసీమ బలిజ సంఘం జిల్లా యువజన అధ్యక్షుడు తొండపునాటి రమేష్, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, టిడిపి నాయకుడు రాయల్ మధు, మహిళా నాయకురాలు చరిత, టిడిపి నాయకులు వేలూరు మారుతి నాయుడు, వెంకటేశ్వర రెడ్డి, బెస్త అంజి, ఇస్మాయిల్, నాగభూషణం, రామలింగం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను ఆరోగ్యకరంగా తీర్చిదిద్దుదాం

పరిగి మేజర్ న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వచ్ఛ దివస్ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రజలకు పంచాయితీ కార్యదర్శి సతీష్ బాబు తెలిపారు. శనివారం మండలంలోని బీరేపల్లి ముద్ధిరెడ్డిపల్లి నరసాపురం కొత్తపల్లి గ్రామాల్లో ప్రజాప్రతినిధులు ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందితో కలిసి గ్రామాల్లో స్వచ్ఛ దివాస్ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించి దుకాణ యజమానులకు ప్రజలకు అవగాహన కల్పించారు అనంతరం పంచాయితీ కార్యదర్శి సతీష్ బాబు మాట్లాడుతూపరిశుభ్రత అత్యంత ముఖ్యం ప్రజల నరనరాన జీర్ణించుకునేలా ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛత కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు ప్రతి నెల మూడో శనివారం ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడం నిత్య జీవితంలో పరిశుభ్రతను పాటించే విధంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మన సంస్కృతిలో కూడా పరిశుభ్రతకు అత్యంత ప్రాముఖ్యత ఉంది. వస్తున్న మార్పులకు అనుగుణంగా మనతరం మన పిల్లలకు అలాగే భావితరాలకు కూడా పరిశుభ్రతకు అంతే ప్రాముఖ్యత ఇచ్చేలా మనందరిలో ఒక చైతన్యం రావాలి. మన గ్రామంలోని చెత్తను మురికి కాలువలను పరిసరాలను ప్రజల భాగస్వామ్యంతో అటు ప్రజా ప్రతినిధులు అధికారులు స్వచ్ఛంద సంస్థలు అందరూ సమిష్టిగా పరిశుభ్రతలో భాగస్తులు కావాలి.



ప్రజలు కూడా చెత్తను ఎక్కడపడితే అక్కడ పారేయకుండా చెత్తను తీసుకొని వెళ్లడానికి వచ్చిన వారితో గౌరవంగా ప్రవర్తిస్తూ తడి చెత్త పొడి చెత్త విడివిడిగా అందజేయాలి ఈ శుభ్రత అలవాట్లను మనం పాటించే కొద్దీ మన గ్రామం పరిశుభ్రంగా ఉంటుంది దోమలు తగ్గుతాయి వ్యాధులు రావు.వైద్యానికి చేసే ఖర్చులు తగ్గుతాయి ఆరోగ్యం పెరుగుతుంది పని దినాలు పెరుగుతాయి ఆదాయం పెరుగుతుంది అన్ని రకాల అభివృద్ధికి పరిశుభ్రత కారణం అవుతుందని అందరికీ తెలియజేయాసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపి కన్వీనర్ గోవింద్ రెడ్డి తిరుమలేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని వనజ జయరాం నాయక్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని నిజాం వలి కాలనీలోని అంగ న్వాడి కేంద్రం నందు శనివారం కదిరి ఐసిడిఎస్ సిడిపిఓ రాధిక ఆదేశాల మేరకు సూపర్వైజర్ మమత అధ్యక్షతన స్వర్ణ స్వచ్ఛంద కార్యక్రమాన్ని నిర్వ హించారు. అందులో భాగంగా లబ్ధిదారులతో అంగన్వాడి కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకో వాలని సూచించ డంతోపాటు, తడి చెత్త, పొడి చెత్త లను విడివిడిగా ఏర్పాటు చేసుకొని మీ ఇళ్ల వద్దకు వచ్చే వాహనంలో వేయా లని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం స్వర్ణ స్వచ్ఛంద్ర కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందని అందులో భాగంగానే అవగాహన కార్యక్ర మాన్ని ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రం మొక్కలు నాటడం జరిగింది. కార్యక్రమంలో అంగన్వాడీ



కార్యకర్త పద్మ, అనిత, కార్యకర్తలు, సహాయ కురాళ్ళు, లబ్ధి దారులు పాల్గొన్న వారిలో ఉన్నారు.




## గౌతమిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి..

### - ఐద్వా.. ఎస్ఎఫ్ఐ డిమాండ్..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా మదనపల్లిలో గౌతమీపై యాక్సిడెంట్ దాడి చేసి కత్తితో పొడిచిన గణేష్ ని కఠినంగా శిక్షించాలని ఐద్వా.. ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక క్లాక్ టవర్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్ మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లా మదనపల్లి ప్రాంతం బ్యూటీ పార్లర్ లో ఉద్యోగం చేస్తున్న గౌతమిని అదే ప్రాంతానికి చెందిన గణేష్ రెండు సంవత్సరాల నుంచి ప్రేమించాలని వేధిస్తున్నాడని, ఈ క్రమంలోనే ఆమె నిశ్చితార్థం కుదరడంతో విషయం తెలుసుకున్న గణేష్ ఫిబ్రవరి 14వ తేదీన ఉదయం 6 గంటలకు గౌతమి తల్లిదండ్రులు లేని సమయంలో యాసిడ్ పోసి చంపాలని ప్రయత్నించి ఆమెపై కత్తితో దాడి చేశాడు అన్నారు. మహిళ హెూం మంత్రిగా ఉన్న ఈ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని.. తక్షణమే నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్దు, ఉపాధ్యక్షుడు గిరి సహాయ కార్యదర్శి శివ సోము, ఐద్వా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు చంద్రిక అశ్విని రేణుక తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రతి నెల మూడో శనివారం నిర్వహించేటువంటి "స్వచ్ఛ ఆంధ్ర "కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి దేవి తమ కార్యాలయ సిబ్బందితో కలిసి కార్యాలయం ఆవరణం నందు ప్రాంతాన్ని శుభ్రపరచడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వారు నివసించే ప్రాంతంలో మరియు వారు పనిచేసే ప్రాంతంలో పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండడానికి అవకాశం ఉంటుందని, ఆరోగ్యమే మహాభాగ్యమని కావున ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు, ప్రోగ్రాం అధికారులు డా. యుగంధర్, డాక్టర్ అనుపమ జేమ్స్,డా. నారాయణస్వామి డా. రవిశంకర్, కార్యాలయ సిబ్బంది శ్రీనివాసులు, పి యం ఓ నాగన్న ,హెచ్ ఈ ఓ సత్యనారాయణ,సురేష్ కుమార్,ఎన్ హెచ్ ఎం కిషోర్ కుమార్, పణి తదితరులు పాల్గొన్నారు.

## కళ్ళుమరి పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం

మడకశిర మేజర్ న్యూస్: మడకశిర మండల పరిధిలో గల కళ్ళుమరి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ నాగరాజు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో మొదటగా పాఠశాల ఆవరణము లో గల చెత్తాచెదారం మరియు అనవసరంగా మొలచిన పిచ్చి మొక్కలు తొలగించడం జరిగినది ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సర్పంచ్ నాగరాజు మాట్లాడుతూ..విద్యార్థులు చదువు సంస్కారంతోపాటు సామాజిక సేవలలో కూడా పాలపంచుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వీరితోపాటు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్

పరిగి మేజర్ న్యూస్:శనివారం మండల కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు డిప్యూటీ సీఈవో జిల్లా పరిషత్ అనంతపురం జి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం ప్రారంభించారు పరిగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల చే స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ నినాదాలతో పరిగి ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించడం జరిగింది. తదుపరి చెత్త నుండి సంపద తయారీ కేంద్రంను సందర్శించి హాజరైన విద్యార్థులు గ్రామ ప్రజలు మండల పరిషత్ గ్రామపంచాయతీ సిబ్బందికి తడి చెత్త పొడి చెత్త వాడకం గురించి వాటి నుంచి సంపద ఏ విధంగా సృష్టించాలి ఎలా గ్రామపంచాయతీ ఆదాయాన్ని పెంచుకోవాలి అనేటువంటి విషయాలను విశదీకరించడం జరిగింది. అనంతరం పరిగి ప్రభుత్వ వైద్యశాల ను సందర్శించడం జరిగింది. ప్రభుత్వ వైద్యశాల యందు ఉన్నటువంటి సౌకర్యాలు శుభ్రత పరిశుభ్రత పై తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ సి ఓ కే వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరూ శుభ్రంగా ఉంటేనే ఇల్లు బాగుంటుంది చుట్టుప్రక్కల పరిసరాలు బాగుంటే గ్రామం బాగుంటుంది తద్వారా మండలం బాగుంటుంది తద్వారా రాష్ట్రం బాగుంటుంది గ్రామంలో ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు వాడుకొంటూ మురిక కాలువలు శుభ్రంగా ఉంచుకొంటూ వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ ఆరోగ్యదాయకంగా ఉండాలని సూచించడం జరిగింది. పరిగి గ్రామంలో కొన్ని ఇండ్లను కూడా డిప్యూటీ సీఈఓ గారు సందర్శించడం జరిగింది. ఈ



సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడటం జరిగింది అవగాహన కల్పించి శుభ్రత పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ త్రాగు నీటి సమస్యలు ఉంటే సత్వరమే పరిష్కరించాలని గ్రామపంచాయతీ సిబ్బందికి తగు సలహాలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ లక్ష్మీదేవమ్మ ఎంపీడీవో శ్రీధర్ ,ఎంఈఓ-2 శేషాచలం ఏవో అశ్వత్తప్ప ఆర్డబ్ల్యూఎస్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ మల్లికార్జున, పరిగి జడ్పీహెచ్ఎస్ హెడ్మాస్టర్ కృపా సత్య రాజు వైద్యాధికారి స్వరూపరెడ్డి మరియు వైద్య సిబ్బంది గ్రామపంచాయతీ కార్యదర్శి రంగనాథ్ మరియు పంచాయతీ సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు అదేవిధంగా తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి బాలాజీ సూర్యనారాయణ తెలుగుదేశం పార్టీ నాయకులు హనుమయ్య నాగభూషణ శ్రీనివాసులు చౌడప్ప చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పి.ఎండిఎస్ పంటలతో నేలకు సారం





మడకశిర మేజర్ న్యూస్:పిఎండిఎస్ పంటలతో రైతులు మెరుగైన లాభాలు పొందడమే కాకుండా నేలను సారవంతం చేసే శక్తి పిఎండిఎస్ పంటలకు ఉందని ప్రకృతి వ్యవసాయ డివిజన్ ఇంచార్జ్ రమేష్ తెలియజేశారు స్థానిక మండల పరిధిలో గల ఆర్,అనంతపురం,బుల్ల సముద్రం,మనూరు తదితర గ్రామాలలో ప్రకృతి వ్యవసాయ రైతులు గంగరత్నమ్మ,అశ్విని, దాసప్ప,పిఎండిఎస్ లో సాగు చేస్తున్న పొలాలను ఆయన శనివారం రోజు పరిశీలించడం జరిగినది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీడు భూములలో కంది అలసంద సజ్జ అనుములు ఆముదాలు వంటి ప్రధాన పంటలు వేసి వీటితోపాటు25 రకాలకు సంబంధించిన జీవ వైవిద్య రకాల విత్తనాలను గుళికలుగా చేసి వేయాలని రైతులకు ఆయన సూచించారు పిఎండిఎస్ పంటల ద్వారా నేల సారవంతం అవుతుందని తద్వారా వచ్చే ఖరీఫ్ కాలంలో రైతులు సాగు చేసే పంటలకు దిగుబడి బాగా వచ్చి రైతులు అధిక లాభాలు పొందుతారని ఈ యొక్క పిఎండిఎస్ పంటల విధానాన్ని మడకశిర డివిజన్ పరిధిలో గల ఐదు మండలాలలో విరివిగా ప్రకృతి వ్యవసాయ రైతులు అవలంబిస్తున్నారని ఆయన తెలియజేశారు.

## ముగిసిన జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

### - వ్యాసరచన, వకృతపు పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల జిల్లాస్థాయి ముగింపు కార్యక్రమం శనివారం జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సుదర్శన రావు హాజరై మాట్లాడుతూ విద్యార్థులు రోడ్డు భద్రత రాయబారులుగా ఉండాలని, వారి జీవిత లక్ష్యాలను సాధించాలంటే ఆరోగ్యంగా ఉండాలని, అలా ఉండాలంటే రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ఉండాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులను, మిగిలిన వ్యక్తులను కూడా రోడ్డు భద్రత నియమాలు పాటించే విధంగా చూడాల్సిన సామాజిక బాధ్యత విద్యార్థులపై ఉందని తెలియజేశారు. జిల్లా ఉప రవాణా కమిషనర్ ఎం వీర్రాజు మాట్లాడుతూ గత నెల రోజులలో 64 రోడ్డు భద్రత అవగాహన సదస్సులు, ర్యాలీలు ఏర్పాటు చేశామని, తద్వారా 20వేల మంది డ్రైవర్లకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించామని, జిల్లాలోని అన్ని హైస్కూలు, జూనియర్ కాలేజీలలో ఒకేరోజు రెండు లక్షల 50 వేల మంది విద్యార్థులను రోడ్డు భద్రతా కార్యక్రమాల్లో ఇన్వాల్వ్ చేసామని, ఆరు హెల్త్ చెకప్స్ కాంప్స్ ద్వారా 543 మంది డ్రైవర్లకు పరీక్షలు నిర్వహించామని తెలియజేశారు. జిల్లా స్థాయిలో ఏర్పాటుచేసిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో ఉత్తమ బహుమతి పొందిన విద్యార్థులకు జ్ఞాపకలను , సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ చెన్నారెడ్డి, అనంతపురం డిఎస్పి శ్రీనివాసరావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి శ్రీనివాస్ నాయక్, ఆర్టీవోలు సురేష్ నాయుడు, రమేష్, రవాణా శాఖ అధికారులు, ఎన్జీవోలు పాల్గొన్నారు

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

శింగనమల,మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్, శింగనమల సీఐ కౌలుట్లయ్య ఆదేశాల మేరకు శింగనమల పోలీసు స్టేషన్ ఆవరణంలో సైబర్ క్రైమ్ పై ఎస్ఐ విజయ్ కుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈజీ మనీ ఆశ చూపి సైబర్ నేరగాళ్లు అకౌంట్లో ఉన్న డబ్బుల్ని స్వాహా చేస్తారని జాగ్రత్తగా వుండాలని తెలిపారు.ప్రజలు సైబర్ నేరగాళ్ళ పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ విజయ్ కుమార్ ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, పాల్గొన్నారు.





## సేవాలాల్ ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రఘువీరా..

మడకశిర మేజర్ న్యూస్:మండల పరిధిలో గల జిల్లేడు గుంట గ్రామంలో సేవాలాల్ ఆలయ ప్రారంభోత్సవానికి గ్రామస్తుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ సిడబ్ల్యుసి మెంబర్ ఎన్ రఘువీరారెడ్డి విచ్చేసి సేవాలాల్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రఘువీరా రెడ్డి మాట్లాడుతూ.. హిందూ ధర్మం యొక్క గొప్పతనాన్ని తెలియపరిచేందుకు అహర్నిశలు కృషిచేసి తండాలలో నివసించే ప్రజల కోసం అనేక మహిమలు చాటిన గొప్పతనం ఒక్క సేవాలాల్ కే దక్కుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రఘువీరారెడ్డి తో పాటు మాజీ శాసన సభ్యులు సుధాకర్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను ఆందోళనకు గురిచేసే క్లస్టర్ పాఠశాల సముదాయ సమావేశాల సమయాన్ని వ్యతిరేకిస్తున్నాం

అనంతపురం సిటీ మేజర్ న్యూస్ : ఉపాధ్యాయులకు అసౌకర్యంగా వున్న ఆందోళనకు గురిచేసే క్లస్టర్ పాఠశాల సముదాయ సమావేశాల సమయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్ ) అనంతపురం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జె. కళ్యాణి మరియు ఎర్రిస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం వరకు పాఠశాలలో హాజరై మధ్యాహ్న భోజనం తర్వాత సమావేశాలకు హాజరు కావడం ఉపాధ్యాయులకు ఇబ్బందిగా ఉన్నదని సమావేశాలు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.క్లస్టర్ సమావేశాలు వలన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఉపయోగకరంగా ఉంటుంది కానీ క్లస్టర్ పరిధిలో ఇద్దరు ముగ్గురు మాత్రమే ఉండే ఉన్నత,ప్రాథమికోన్నత పాఠశాలల సబ్జెక్టు టీచర్లకు ఏవిధంగా ఉపయోగకరమో అధికారులు ఆలోచించాలన్నారు. మండలంలోని ప్రతి క్లస్టర్ కు ఒక సబ్జెక్టు కేటాయించి మండలంలోని సబ్జెక్టు టీచర్లు అందరూ హాజరై చర్చించుకుంటే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మధ్యాహ్నం 1.30 తర్వాత ఫేసియల్ అటెండెన్స్ వేయకుండా లాక్ చేయడం సాయంత్రం 5 గంటలకు సమావేశం అయిపోతే 5.30 తర్వాతే ఫేషియల్ అటెండెన్స్ వేయాలనడం 5.30 తర్వాత కూడా అటెండెన్స్ వేసేకి సర్వర్ పనిచేయకపోవడం ఉపాధ్యాయులను ఆందోళనకు గురి చేసిందని ఇలాంటి చర్యలను వ్యతిరేకిస్తున్నామని వచ్చే సమావేశాలు ఉదయం 9 నుండి సాయంత్రం నాలుగు వరకు నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు

## స్వచ్ఛ గ్రామంలో అందరూ భాగస్వాములు కావాలి

### - సర్పంచ్ కాంతమ్మ

తనకల్లు, మేజర్ న్యూస్ : స్వచ్ఛ గేమ్ నాయక్ తాండ గ్రామస్తులు భాగస్వాములు కావాలని సర్పంచ్ కాంతమ్మ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా ఇవ్వడంపై గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. అనం తరం విద్యార్థుల పాటు గ్రామస్తులు కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ గ్రామం నిలవాలంటే ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇల్లు పరిసరాలు కార్యాలయం శుభ్రత చేసుకుంటే మన వీధులతోపాటు మన గ్రామం శుభ్రంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు తెదేపా నాయకులు ఉత్తన్న నాయక్, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్త, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యా శాఖలో వింత పోకడలు విచిత్రపు ఆలోచనలు...

**- ఐదు గంటలకు కాంప్లెక్స్ సమావేశాలు ముగిసినా... -5.30 గంటల వరకు అటెండెన్స్ ఫేషియల్ లాక్ చేసిన వైనం..**

**- గమ్యస్థానాలకు చేరేందుకు పడరాని పాటుపడిన అయ్యవార్లు - ఉపాధ్యాయ సంఘాల్లో తీవ్ర అసహనం..**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రస్థాయి విద్యాశాఖ అధికారుల తీరు క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే ఉపాధ్యాయులకు మింగుడు పడని వెలక్కాయగా మారింది. ఏసీ గదుల్లో కూర్చొని విధి విధానాలను రూపొందించే అధికారులకు ఉపాధ్యాయుల ఇక్కట్లు ఇసుమంతైనా పట్టడం లేదు. గతంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేసిన ఆ అధికారి తీరుతో విసిగి వేసారిన ఉపాధ్యాయుల పరిస్థితి ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో పెనుము పైనుంచి పొయ్యిలో పడినట్టు మారిందని అనేకమంది ఉపాధ్యాయులు బాహాటంగానే వాపోతున్నారు. వాస్తవమే తలా తోక లేని నిర్ణయాలు తీసుకోవడం వల్ల అధికారులకు ఎలాంటి నష్టం కలగకకపోవచ్చు.. కానీ... అన్నింటికీ తానున్నానని.. ఒకటికి పలుమార్లు నొక్కి వక్కాణించి.. ఏరికోరి విద్యాశాఖను తీసుకున్న చినబాబు అదే మన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు అపఖ్యాతి తీసుకురాకుండా ఉంటుందా..? క్లస్టర్ స్థాయిలో కాంప్లెక్స్ సమావేశాలు భోజన విరామం తర్వాత ఏర్పాటుచేసి ఐదు గంటల వరకు నిర్వహించారు. ఐదు గంటలకు సమావేశాలు ముగిసినా.. సాయంత్రం 5.30 గంటల వరకు ఫేషియల్ లాక్ చేసి ఆ తర్వాత కూడా అటెండెన్స్ యాప్ పడకపోవడం పట్ల వ్యక్తమవుతున్న విమర్శలకు సమాధానం విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు చెబుతారా..? ఉపాధ్యాయులకు క్షేత్రస్థాయిలో ఎదురైన ఇబ్బందులకు బాధ్యత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ వహిస్తారా..? చిన్నవే కదా అనుకుంటే.. చిలికి చిలికి గాలి వాన అయ్యే వ్యతిరేకతకు ప్రభుత్వమే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందేమో..!!!

## అటెండెన్స్ లాక్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాయల్ వెంకటేష్, సయ్యద్ సిరాజుద్దీన్..



క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాల క్లోజింగ్ టైం ఐదు గంటలకే ఉన్నప్పటికీ 5:30 వరకు అటెండెన్స్ పడకుండా లాక్ చేయడాన్ని ఏపిటిఎఫ్ అనంతపురం జిల్లా శాఖ తీవ్రంగా ఖండించింది. గ్రామీణ ప్రాంతాల్లో సుదూర ప్రాంతాల్లో హాజరైన ఉపాధ్యాయులు ముఖ్యంగా మహిళ ఉపాధ్యాయులు బస్సు సౌకర్యం లేనటువంటి ప్రాంతాల్లో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న సీనియర్ ఉపాధ్యాయులకి ఇది ఎంతో ఇబ్బంది కలిగించింది. సాయంత్రం 6 గంటలైనా అటెండెన్స్ తీసుకోకపోతే ఫోన్లో చార్జింగ్ కూడా ఉండే అవకాశం లేక ఎన్నో అవస్థలు పడ్డారని.. ఇప్పటికైనా ఇలాంటి అసంబద్ధ నిర్ణయాలు తీసుకోకుండా ఉండాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ సిరాజుద్దీన్ డిమాండ్ చేశారు.

## కాంప్లెక్స్ సమావేశాలు అందరికీ అనుకూలంగా నిర్వహిస్తేనే ఉపయోగం.. గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుజ్జల శివయ్య, రవీంద్రనాథ్..



కాంప్లెక్స్ సమావేశాలను అందరికీ అనుకూలంగా నిర్వహించలే కానీ.. ఇలా విద్యార్థులను ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేసే విధంగా ఒకే రోజు నిర్వహించడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతాయి. భోజనం విరామం అనంతరం కాంప్లెక్స్ సమావేశాలకు హాజరైన ఉపాధ్యాయులు సమావేశం ఐదు గంటలకు పూర్తయినప్పటికీ 6 గంటల వరకు అటెండెన్స్ పడక, ఆ తర్వాత తిరిగి గమ్యస్థానానికి పడిన ఇబ్బందులను ప్రభుత్వం అధికారులు ఇప్పటికైనా పరిగణలోకి తీసుకోవాలి. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని గిరిజన ఉపాధ్యాయ సంఘం తరఫున డెగావత్ రవీంద్రనాథ్ డిమాండ్ చేశారు.

## ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేసే నిర్ణయాలను మానుకోవాలి.. ఎస్ టి యు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, రామాంజనేయులు..



క్లస్టర్ కాంప్లెక్స్ ముగిసిన తర్వాత కూడా గంటకు పైగా అటెండెన్స్ పడకుండా లాక్ చేయడం ముమ్మాటికీ ఉపాధ్యాయులను వేధించడమే అని ఎస్ టి యు శాఖ తీవ్రంగా మండిపడింది. ఇలాంటి నిర్ణయం వల్ల మహిళా ఉపాధ్యాయులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న సీనియర్ ఉపాధ్యాయులు, దివ్యాంగ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారు అన్నారు. ఇలాంటి అసంబద్ధ నిర్ణయాలు పునరావృతమైతే ఉపాధ్యాయుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందని ఎస్టియు జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు అన్నారు.

## టీచర్లపై అధికారుల నియంతృత్వ ధోరణి మానుకోవాలి..

### ఏపీఎస్ఈఏ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయభాస్కర్



ఆంధ్రప్రదేశ్ విద్యా వ్యవస్థలో ఉన్నతాధికారుల వింత పోకడల ఫలితంగా టీచర్లు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. క్లస్టర్ మీటింగ్ సందర్భంగా ఫేషియల్ యాప్ పనిచేయక సాయంత్రం 6 గంటలు దాటినా కూడా రవాణా సౌకర్యం లేని పాఠశాలల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్లస్టర్ సమావేశాలపై అభ్యంతరాలు వచ్చినా విద్యాశాఖ ఉన్నతాధికారులు నియంతృత్వ ధోరణి ప్రదర్శించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. విద్యాశాఖను చాలెంజ్ గా తీసుకున్న విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అధికారుల అవగాహన లోపంతో చేస్తున్న కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని, లేకపోతే టీచర్లలో ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ అన్నారు.



**సాయంత్రం 6 గంటలకు అటెండెన్స్ కు అవకాశం ఇవ్వడంతో అప్పటికి హాజరు సరిగా పడకపోవడంతో రాత్రి 7:30 గంటల వరకు బస్సు కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొనింది. మహిళా ఉపాధ్యాయులు చిన్నపిల్లల ఉపాధ్యాయుల పరిస్థితి ఈ విధంగా చెట్టు కింద పడిగాపులు కాయాల్సి వచ్చింది**

# నేను కూడా రైతు బిడ్డనే : ఎమ్మెల్యే దగ్గుపాటి

- జిల్లాను హార్టికల్చర్ హబ్ గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం
- డ్రిప్పు, స్ప్రింక్లర్ల విధానాన్ని రాష్ట్రానికి తెచ్చింది.. ముఖ్యమంత్రి చంద్రబాబే
- వైసీపీ హయాంలో దీనిని పూర్తిగా విస్మరించారు
- ఆకాశవాణి రైతు దినోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి





అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : కరవు ప్రాంతమైన అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్ గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో ఆకాశవాణి రైతు దినోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తో పాటు జడ్పీ ఛైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జిల్లా అధికారులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ముందుగా నగరంలోని తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడ నుంచి ఎద్దుల బండ్లపై కలెక్టర్ తో పాటు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ జడ్పీ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను ఆయన పరిశీలించారు. జడ్పీ సమావేశ మందిరంలో ఉత్తమ రైతులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఆకాశవాణి రైతులకు ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. నేను కూడా ఒక రైతు బిడ్డనేనని ఒక సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చి ఎమ్మెల్యేనయ్యానన్నారు. ఇప్పుడు ఆదర్శ రైతులకు సన్మానం చేయడం తన అదృష్టమన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన జిల్లా అధికారులకు, ఆకాశవాణి రేడియో వారికి కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వంలో రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాకనే రైతులు సంక్షేమం చూస్తున్నారన్నారు. రైతులకు వ్యవసాయం లాభసాటిగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ముఖ్యంగా అనంతపురం జిల్లా రైతాంగం అంటే ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకమైన అభిమానం అన్నారు. జిల్లాలో పండ్లతోటల పెంపకాన్ని ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ఇందు కోసం డ్రిప్, స్ప్రింక్లర్ల విధానాన్ని గతంలో చంద్రబాబు తీసుకొచ్చారని ఇది ఇప్పుడు రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గత ప్రభుత్వంలో డ్రిప్పు, స్ప్రింక్లర్లు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. 2014 నుంచి 19 మధ్యకాలంలో పెద్ద ఎత్తున మార్కెట్ యార్డులు నిర్మించామని, అలాగే డ్రిప్పు, స్ప్రింక్లర్లు కూడా అడిగిన ప్రతి రైతుకు అందించమన్నారు. వైసిపి హయాంలో దీనిని పూర్తిగా పట్టించుకోలేదన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత డ్రిప్పు, స్ప్రింక్లర్లు పెద్ద ఎత్తున అందిస్తున్నట్లు వివరించారు. ఈ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారం, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, తెలుగుదేశం పార్టీ నాయకులు నెట్టెం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## తహసీల్దార్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

తనకల్లు,మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ శోభా సువర్ణ మ్మ తమ సిబ్బందితో పూర్తిస్థాయిలో స్వచ్ఛాంధ్రను దృష్టిలో ఉంచుకొని కార్యాలయ పరిసరాలలో పిచ్చి మొక్కలను తొలగించి పరిశుభ్రతను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శోభా సువర్ణమ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛతను పాటిస్తే పరిసరాల పరిశు భ్రతతో ఎంతో ఆరోగ్య వంతమైన జీవితాన్ని సాగించవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ సిద్ధాంతాన్ని పాటించాలని తమ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో నజీర్, హబీబ్, కార్యాలయ సిబ్బంది వీఆర్ఏలు పాల్గొన్నారు.

## 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

**- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ను కోరిన ఉద్యోగులు**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : 104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి అని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. 104 ఉద్యోగులు సిబ్బంది అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించే దిశగా ప్రభుత్వం అడుగులు వేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు లక్ష్మణ్ గౌడ్, సాదిక్, సిల్వా కృష్ణ, మారుతీ, చిరంజీవి,, రాము, దిలీప్ కుమార్, నటరాజు తదితరులు పాల్గొన్నారు.

## 17న అంగన్వాడీల సమస్యలపై ఆందోళన

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: ఈ నెల 17న ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం ముందు నిర్వహించే నిరసనను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మీ నారాయణ, వివి రమణ, రంగమ్మ, పిలుపు నిచ్చారు.అంగన్వాడీలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్పు చేస్తూ వెంటనే జీవో ఇవ్వాలి.. సంక్షేమ పథకాలు అంగన్వాడీ లకు అమలు చేయాలి సాధికార సర్వే లో ప్రభుత్వ ఉద్యోగులు అనే పదాన్ని తొలగిం చాలి, సర్వీస్ లో ఉండి చనిపోయిన వారికి దహన సంస్కారాల ఖర్చులకు 20వేలు,వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి సమ్మె కాలంలో చనిపోయిన వారికి కూడా అమలు చేయాలి.ఈ కార్యక్రమంలో. మనిమల నాగమణి, వరలక్ష్మి, సునీత బాయ్, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు

## మృతురాలికి నివాళులు



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం మండలం కెంచానపల్లి గ్రామానికి చెందిన వైసీపీ రాయదుర్గం నియోజకవర్గం వాలంటరీ కమిటీ అధ్యక్షులు గొల్ల మురారి తల్లి గొల్ల మారెక్క (82) సం.లు స్వర్గస్తులయ్యారు.ఈ విషయం తెలుసుకున్న వైసీపీ మండల కన్వీనర్ రాయంపల్లి రామాంజనేయులు రాయదుర్గం నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షులు దిలావర్ భాష, కెంచానపల్లి బుజ్జి , మల్కాపురం గోపాల్ , చదం గొల్లల దొడ్డి గోవర్ధనతో కలిసి వెళ్లి మారెక్క మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .

## ఘనంగా మైలార లింగేశ్వర గంగపూజ మహోత్సవం



రాయదుర్గం, మేజర్ న్యూస్: పట్టణంలోని అంబేద్కర్ నగర్ లో నూతనంగా నిర్మించిన మైలార లింగేశ్వర ఆలయం, స్వామి వారి విగ్రహావిష్కరణలో భాగంగా మూడురోజుల పాటు నిర్వహించే కార్యక్రమంలో శనివారం మైలార లింగేశ్వర గంగపూజ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. శనివారం తెల్లవారు ఝామునుండి ప్రత్యేక హోమాలు గావించి నూతన విగ్రహాలకు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం నుండి బళ్లారి రోడ్డులోని పాలబావి వరకు వందలాది మహిళలు కలశాలతో నూతన విగ్రహాలను ఊరేగించారు. పాలబావి వద్ద మైలార, దేవరకొండ నుండి ప్రత్యేకంగా ఆహ్వానించిన వగ్గప్ప, ఆనందప్ప, సంగన్న, కెంచప్ప, మల్లేశప్ప, రవి, బసవంతప్పలు నూతన విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం నూతన విగ్రహావిష్కరణ, ప్రాణప్రతిష్ట జరుగుతుందని వారు తెలిపారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆలయ కమిటీ పెద్దలు కోరారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో గంటలో హ్యాండ్ బ్యాగ్ అందచేత

**- సూపర్ పోలీస్ అంటూ పట్టణ ప్రజల హర్షం**



తాడిపత్రి మేజర్ న్యూస్: పట్టణంలోని పాత కొట్టకు చెందిన కవిత అనే మహిళ రాయదుర్గం వెళ్ళుటకు తన ఇంటి నుండి ఆటోలో బస్టాండ్ కి వెళుతుండగా దారి మధ్యలో హ్యాండ్ బ్యాగ్ పడిపోయింది. గమనించిన ఆమె వెంటనే టౌన్ పోలీస్ స్టేషన్ నందు సి ఐ సాయిప్రసాద్ కు ఫిర్యాదు చేసింది. హ్యాండ్ బ్యాగ్ నందు గోల్డెన్ నక్లిస్, చైన్, ఒక సెల్ ఫోన్ ఉన్నట్లు తెలిపింది. వెంటనే సీఐ సాయి ప్రసాద్ స్పందించి సాంకేతిక సహాయంతో ఒక గంట వ్యవధిలోని పోయిన హ్యాండ్ బ్యాగ్ ను స్వాధీనం చేసుకుని మహిళకు అప్పగించారు. దీంతో టౌన్ పోలీసుల స్పందనను పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి రూరల్ పోలీసులు సైబర్ నేరాలపై శనివారం అవగాహన చేపట్టారు. సిఐ శివగంగాధర్ రెడ్డి జిల్లా ఎస్పీ జగదీష్, ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి ఆదేశాల మేరకు ప్రస్తుతం కాలంలో జరుగుతున్న సైబర్ నేరాలపై ఆటోలకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి రూరల్ పరిధి గ్రామాలలో అవగాహన చేపట్టారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆటోలకు మైకు ఏర్పాటు చేసి క్షుణ్ణంగా అవగాహన కల్పించారు.

## మోదీ గురించి మాట్లాడే నైతిక హక్కు నీకు లేదు రేవంత్ రెడ్డి...

**బిజెపి జిల్లా గ్రంధాలయ కన్వీనర్ పోతుల గంగాధర్ యాదవ్..**



తాడిపత్రి మేజర్ న్యూస్ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కులంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు బిజెపి జిల్లా గ్రంధాలయ కన్వీనర్ పోతుల గంగాధర్ యాదవ్ గట్టిగా బదులిచ్చారు. ప్రధాని మోదీ కులం గురించి మాట్లాడే ముందు, మొదట రాహుల్ గాంధీ కులం ఏమిటో రేవంత్ రెడ్డి చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇష్టానుసారం మాట్లాడిన వారంతా చరిత్రలో కలిసిపోయారని అన్నారు. రేవంత్ రెడ్డి మాటల్లో చేతకానితనం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని విమర్శించారు.తెలంగాణ లో జరిగే కుల గణనలో పాల్గొనాలని చట్టంలో ఎక్కడైనా రాసి ఉందా??? అని ప్రశ్నించారు. కుల గణనలో పాల్గొనని వారిని సామాజిక బహిష్కరణ చేయాలని కొందరు అంటున్నారని, అలా చెప్పడానికి రేవంత్ రెడ్డి ఎవరు? అని నిలదీశారు. అసలు నరేంద్ర మోదీ గురించి మాట్లాడే నైతిక హక్కు రేవంత్ రెడ్డికి లేదని ఆయన స్పష్టం చేశారు. నరేంద్ర మోదీ కేబినెట్లో 17 మంది బీసీలు ఉన్నారని, కానీ రేవంత్ రెడ్డి కేబినెట్లో ఇద్దరే బీసీ మంత్రులు ఉన్నారని ఆయన గుర్తు చేశారు. ఏదైనా మాట్లాడే ముందు ఆలోచించుకోవాలని హితవు పలికారు. 1994 లో గుజరాత్ లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో ఉన్నప్పుడే మోదీ కులం ఓసీ నుండి బీసీకి మారిందని అది ముందు నువ్వు తెలుసుకోవాలి అని, నువ్వు ఎదో ఇప్పుడే కనిపెట్టినట్లు రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు...